RNI
TEL TEL / 2023/ 84132

# అక్షర సవాల్
సామాన్యుడు ప్రశ్నించే గొంతుక

ప్రచురణ-వరంగల్ రంగారెడ్డి ఎడిటర్: బాదావత్ బాలాజి సంపుటి :04 సంచిక :16 ఆదివారం 12 ఏప్రిల్ 2026 పేజీలు -8 వెల రూ 5-00

## పొంగులేటి ఉక్కిరిబిక్కిరి...



హైదరాబాద్, ఖమ్మం ఏప్రిల్ 11:తెలంగాణ రాజకీయాల్లో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య అవినీతి అస్త్రాల యుద్ధం పతాక స్థాయికి చేరింది. గత కొన్ని రోజులుగా బీఆర్ఎస్ నేతలు, ముఖ్యంగా హరీష్ రావు, కేటీఆర్, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిని లక్ష్యంగా చేసుకుని చేస్తున్న ఆరోపణలు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్నాయి. అయితే, ఈ ఆరోపణలను తిప్పికొట్టడంలో కాంగ్రెస్ మంత్రుల స్పందన కేవలం డిఫెన్సివ్ గా మాత్రమే ఉందని, బలమైన కౌంటర్ ఇవ్వడంలో వారు వెనుకబడిపోతున్నారనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. బీఆర్ఎస్ నేతలు వ్యూహాత్మకంగా మంత్రి పొంగులేటిని ముందు పెట్టి ప్రభుత్వంపై విరుచుకుపడుతున్నారు. ప్రధానంగా నాదర్‌గుల్ భూముల్లో 7,000 కోట్ల కుంభకోణం జరిగిందని, ఇందులో మంత్రి కుటుంబానికి చెందిన సంస్థల ప్రమేయం ఉందని హరీష్ రావు ఆరోపించారు. దీనికి తోడు రాఘవ కన్స్ట్రక్షన్స్ ద్వారా అక్రమ మైనింగ్ - మిగతా5లో

రిపోర్టర్లు కావలెను
తెలుగులో రాయగల సమర్థత,
సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచనాలు సృష్టిస్తున్న
'అక్షర సవాల్'
మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు
నియోజకవర్గాల పరిధిలో రిపోర్టర్లు కావాలి.
జిల్లాల వారిగా అనుభవజ్ఞులైన
అడ్వర్టైజింగ్ మేనేజర్లు, ఆఫీసర్లు కావలెను
ఇంకెందుకు ఆలస్యం...
9347332442 నంబర్‌కు
వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.

## అధికారం ఎవరికీ శాశ్వతం కాదు..

రేవంత్ అహంకారానికి ప్రజలే బుద్ధి చెబుతారు
అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తున్న రేవంత్ రెడ్డి చరిత్ర హీనుడిగా మిగిలిపోతాడు
ఫోర్త్ సిటీ ఒక పెద్ద డ్రామా.. తన కుటుంబ సభ్యులకు భూములు కట్టబెట్టేందుకు కుట్ర.
నిషేధిత భూముల జాబితాతో బ్లాక్ మెయిల్ రాజకీయాలు.
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



అన్ని వర్గాలను మోసం చేస్తూ, తన కుటుంబ సభ్యులు, అనుచరుల కోసం పేదవాళ్ల భూములను అరాచకంగా గుంజుకుంటున్న అనుముల రేవంత్ రెడ్డి, తెలంగాణ చరిత్రలో ఒక చరిత్ర హీనుడిగా మిగిలిపోతాడని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలంగాణ సమాజం కాంగ్రెస్ పార్టీని, రేవంత్ రెడ్డిని ఛీత్కరించే రోజులు తప్పకుండా వస్తాయన్నారు. రేవంత్ రెడ్డి పదవి దిగిపోయిన తర్వాత కనీసం పలకరించే నాథుడు కూడా ఉండడని, కానీ ఇదే రేవంత్ రెడ్డి తన అధికారాన్ని, - మిగతా5లో

## అంతరాలు లేని సమాజ నిర్మాణం కోసం
# నిరంతర కృషి..
### ఉప ముఖ్యమంత్రి భట్టి




హైదరాబాద్:మహాత్మా జ్యోతిరావు పూలే 200వ జయంతి సందర్భంగా రవీంద్రభారతిలో నిర్వహించిన వేడుకల్లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పాల్గొని నివాళులు అర్పించారు. పూలేరి ఆశయాలకు అనుగుణంగా, అంతరాలు లేని సమాజ నిర్మాణం కోసం మన ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంది. రాష్ట్రంలో ఫ్యూడల్ శక్తులు మళ్లీ ఏకమవ్వాలని చూస్తున్నాయి; బహుజనులందరూ ఐక్యంగా నిలిచి సామాజిక న్యాయం అందించే ఈ ప్రజా ప్రభుత్వాన్ని కాపాడుకోవాలని అన్నారు.విద్యారంగంలో విప్లవాత్మక మార్పు లక్ష్యంగా బడ్జెట్లో విద్యాశాఖకు 13.5% నిధులు కేటాయించి, అట్టడుగు వర్గాల అభ్యున్నతికి పెద్దపీట వేస్తున్నాం. రాష్ట్రవ్యాప్తంగా 100 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ద్వారా అంతర్జాతీయ స్థాయి విద్య అందిస్తున్నాం. ప్రతి నియోజకవర్గంలో ?15 కోట్లతో సకల సౌకర్యాలతో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నాం.విద్యార్థుల సంక్షేమం కోసం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నాం. వారి ఆరోగ్యం, పోషణ దృష్ట్యా డైట్ చార్జీలను 40%, కాస్మోటిక్ చార్జీలను 200% పెంచాం. జూన్ 2 నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో 20 లక్షల మంది విద్యార్థులకు ఉదయం అల్పాహారం పథకాన్ని ప్రారంభిస్తున్నాం. అలాగే ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని విస్తరిస్తున్నామని అన్నారు.బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42% రిజర్వేషన్ బిల్లును కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఆమోదించాలి. అలాగే, 2011 జనాభా లెక్కల ఆధారంగా మాత్రమే నియోజకవర్గాల పునర్విభజన చేపడితే దక్షిణాది రాష్ట్రాల ఉనికికే ముప్పు వాటిల్లుతుంది. కుల గణనను ప్రాతిపదికన తీసుకోకుండా విభజన చేస్తే దక్షిణ రాష్ట్రాలకు తీవ్ర నష్టం జరుగుతుందని అయన అన్నారు. .

## హైదరాబాద్‌లో జీసీసీ ఏర్పాటుపై పీకో టెక్నాలజీ ఆసక్తి
### మంత్రి శ్రీధర్ బాబు




హైదరాబాద్, ఏప్రిల్ 11 :న్యూయార్క్ కేంద్రంగా పనిచేస్తున్న పీకో టెక్నాలజీ ఇండియా హైదరాబాద్‌లో జీసీసీ ఏర్పాటు చేయడానికి ఆసక్తి చూపిస్తోందని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లో పీకో టెక్నాలజీ విస్తరణకు ప్రణాళికలు రచిస్తున్నామని పేర్కొన్నారు. ఈరోజు(శనివారం) తెలంగాణ సచివాలయంలో మంత్రి శ్రీధర్ బాబుతో పీకో టెక్నాలజీ ప్రతినిధులు సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. 5 నుంచి 20 సంవత్సరాల అవసరాలకు సరిపడే మౌలిక సదుపాయాల కోసం ప్రణాళికలు చేస్తున్నామని అన్నారు. హైదరాబాద్ జీసీసీల ల గమ్యస్థానమని పేర్కొన్నారు. గ్లోబల్ ఫైనాన్స్ కంపెనీలు హైదరాబాద్‌కు వచ్చేందుకు ఆసక్తి చూపిస్తున్నాయని తెలిపారు. బెంగళూరు, ముంబైతో పోలిస్తే తక్కువ ట్రాఫిక్, కాలుష్యం హైదరాబాద్‌కు అడ్వాంటేజ్ అని తెలిపారు. ఆఫీస్ ఆక్యుపెన్సీ హైదరాబాద్‌లో 73శాతం, ముంబైలో కేవలం 52శాతం మాత్రమేనని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

## టూరిస్ట్ స్పాట్ గా కర్రెగుట్ట..



వరంగల్, ఏప్రిల్ 11:ములుగు జిల్లాలోని కర్రెగుట్టలు అంటే.. మావోయిస్టులకు కేరాఫ్ అడ్రస్‌గా ఉండేది. కీలక నేతలు ఇక్కడ తలదాచుకునేవారు. కానీ ఇప్పుడు ఈ ప్రాంతం బలగాల చేతుల్లోకి వచ్చేసింది. ప్రభుత్వం కూడా దీనిని ఎకో టూరిజం హబ్‌గా మార్చాలని భావిస్తోంది. మావోయిస్టు రహిత ప్రాంతంగా మారిందని డీజీపీ శివధర్ రెడ్డి ప్రకటించారు. మావోయిస్టుల ఉనికి తెలంగాణలో - మిగతా5లో

## మే 11 నుంచి
# జనాభా గణన...



హైదరాబాద్, ఏప్రిల్ 11:తెలంగాణలో 2027 జనాభా లెక్కల సేకరణ ప్రక్రియకు రంగం సిద్ధమైంది. మే 11వ తేదీ నుంచి ఈ ప్రక్రియ షురూ కానుంది. జూన్ 9, 2026 వరకు పూర్తిగా డిజిటల్ విధానంలో జరగనుంది. ఈ తరహా డిజిటల్ లెక్కింపు విధానం... దేశంలోనే తొలిసారిగా తెలంగాణలో చేపట్టనున్నట్లు ప్రభుత్వం తెలిపింది.2011 వరకు మాన్యువల్(కాగితాలపై) విధానం ద్వారా జనాభా లెక్కింపు కొనసాగింది. అయితే ఈసారి అందుకు భిన్నంగా 2027 జనాభా లెక్కలను డిజిటల్ విధానంలో నిర్వహిస్తామని తెలంగాణ జనాభా లెక్కల కార్యకలాపాల డైరెక్టర్ భారతి హోలికేరి గురువారం తెలిపారు.మొదటి దశ ప్రక్రియ మే 11 నుండి జూన్ 9 వరకు జరుగుతుందని ఆమె ప్రకటించారు. రెండవ దశ ఫిబ్రవరి 2027 లో జరుగుతుందని తెలిపారు. తెలంగాణల జరిగే ఈ జనాభా లెక్కింపులో ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లతో సహా 88,000 మంది సిబ్బంది పాల్గొంటారని ప్రకటించారు. సుమారు 93,000 నుంచి 94,000 మంది ఉద్యోగులు శిక్షణ పొందుతున్నారని వివరించారు."మునుపటి జనాభా గణనలతో పోలిస్తే ఇది చాలా ప్రత్యేకతను కలిగి ఉంది. మొదటిసారిగా డిజిటల్ మోడ్ లో లెక్కించబోతున్నాము. 2011 జనాభా లెక్కల వరకు గణనలు కాగితం ఆధారితంగా ఉండేవి. సెన్సస్ మేనేజ్ మెంట్ మానిటరింగ్ సిస్టమ్ (సీఎంఎంఎస్), సెల్ఫ్ ఎన్యూమరేషన్ పోర్టల్, హెచ్ ఎల్ వో యాప్ వంటి వివిధ డిజిటల్ సాధనాలు అందుబాటులో ఉన్నాయి. వీటి ద్వారా ప్రతి ఇంటి నుంచి డేటాను - మిగతా5లో



## మహాత్మా పూలేకు సీఎం రేవంత్ నివాళులు

న్యూఢిల్లీ:సామాజిక ఉద్యమాలకు మార్గదర్శి, సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ మహనీయునికి ఘనంగా నివాళులర్పించారు. అణగారిన వర్గాల సామాజిక న్యాయం, మహిళా విద్య కోసం వారు చేసిన విశేష కృషి అందరికీ మార్గదర్శకంగా నిలుస్తుందని పేర్కొన్నారు.సామాజిక సాధికారత కోసం పూలే స్ఫూర్తితో తెలంగాణలో సమగ్ర కుల గణన, ఎస్సీ ఉపకులాల వర్గీకరణ వంటి అనేక నిర్ణయాలు తీసుకుని ప్రభుత్వం ముందుకు సాగుతోందని ముఖ్యమంత్రి గుర్తుచేశారు.

## కాళేశ్వరం రిపేర్లు... సవాలే..



కరీంనగర్, ఏప్రిల్ 11:ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా కాళేశ్వరం ప్రాజెక్టు గు రించి చర్చనీయాంశంగా మారింది. కాళేశ్వరం ప్రాజెక్ట్ పునరుద్ధరణలో సమయమే ప్రస్తుతం అదిపెద్ద సవాల్‌గా మారింది. వరదల సీజన్ వేగంగా దగ్గరపడుతున్న నేపథ్యంలో, పరిమిత గడువులోనే విస్తృత స్థాయి మరమ్మతులు పూర్తి చేయాల్సిన పరిస్థితి అధికారుల ముందుంది. ఒకవైపు దెబ్బతిన్న బరాజ్‌లు, పంప్ హౌస్‌లో సాంకేతిక సమస్యలు, మరోవైపు క్లిష్టమైన ఇంజినీరింగ్ పనులు.. ఈ రెండింటినీ సమాంతరంగా పూర్తి చేయడం పెద్ద పరీక్షగా మారింది.అయితే ప్రాజెక్టులోని బరాజ్‌ల కుంగుబాటు కారణంగా కాంగ్రెస్ ప్రభుత్వంలో చుక్క నీరు కూడా ఎత్తిపోయని విషయం తెలిసిందే. తాజాగా సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టు మరమ్మతుల పురోగతిపై సమీక్షించిన నేపథ్యంలో ప్రాజెక్టు వినియోగంలోకి రావడంపై ఆసక్తి నెలకొంది.కానీ రాబోయే రెండు, మూడు నెలల్లో వానాకాలం సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ మరమ్మతులు గడువులో పూర్తవుతాయా అన్న ఉత్కంఠ రాష్ట్రవ్యాప్తంగా నెలకొంది. నిర్ణీత గడువులోగా మరమ్మతు పనులు పూర్తి కావడంపై సాగునీటి నిపుణులు సైతం అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా మరోవైపు నిర్మాణ సంస్థలు పునరుద్ధరణ పనులకు ముం దుకు వస్తాయా అన్న సందిగ్ధత కూడా తెరపైకి వస్తుంది. గతంలో ఎదురైన సాంకేతిక లోపాలు, ఇప్పటికే - మిగతా5లో

## ఐ & పి ఆర్ జె డి ని కలిసిన ట్రైబల్ జర్నలిస్ట్ లు...





వరంగల్ : వరంగల్ శివారులోని ఓ ప్రైవేటు ఫంక్షన్ కు హాజరైన ఐ అండ్ పిఆర్ డిపార్ట్మెంట్ జాయింట్ డైరెక్టర్ డి ఎస్ జగన్ హాజరు కావడం తో . ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ ఆధ్వర్యంలో.. మర్యాదపూర్వకంగా కలిశారు.. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు,మాజీ ఎంపీ సీతారాం నాయక్, ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్స్ రాష్ట్ర అధ్యక్షులు,అక్షర సవాల్ దిన పత్రిక సంపాదకులు బా దా వ త్ బాలాజీ నాయక్, రాష్ట్ర సహాయ కార్యదర్శి లావుడ్య రాజు నాయక్, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు..

## సంపాదకీయం

# ఓబీసీ మహిళలకు.. ప్రత్యేక కోటా ఇవ్వాల్సిందే!

చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యాన్ని 33 శాతానికి పెంచే నారీశక్తి వందన్ అధినియం ప్రజాస్వామ్యానికి ఒక శుభపరిణామం. దేశ రాజకీయాల్లో మహిళల భాగస్వామ్యాన్ని పెంచాల్సిన అవసరం ఎప్పటినుంచో వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో ఈ చట్టం ఒక కీలక ముందడుగు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలైతే దేశ రాజకీయాల్లో స్త్రీ పురుష సమానత్వం దిశగా మరో కీలక ముందడుగు పడినట్లే. అయితే శాసనపరమైన ప్రక్రియలు ఏళ్ల తరబడి సాగితే, మహిళలు ఈ అవకాశాల కోసం ఇంకా ఎక్కువకాలం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడే ప్రమాదం ఉంది. ఓబీసీ మహిళల ప్రాతినిధ్యం గురించి కూడా నేతలు స్పష్టత ఇవ్వాలి. దేశ రాజకీయాల్లో మహిళల భాగస్వామ్యాన్ని పెంచాల్సిన అవసరం ఎప్పటినుంచో వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో ఈ చట్టం ఒక కీలక ముందడుగు.. 33 శాతం రిజర్వేషన్ ఒక పెద్ద నిర్ణయం అయినప్పటికీ, ఆ రిజర్వేషన్లలో సామాజిక న్యాయం ప్రతిఫలించాలంటే ఓబీసీ మహిళలకు ప్రత్యేక కోటా తప్పనిసరి. అందుకు తగ్గ ప్రకటన ప్రభుత్వం నుండి రావాల్సి ఉంది. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలైతే దేశ రాజకీయాల్లో స్త్రీ-పురుష సమానత్వం దిశగా మరో కీలక ముందడుగు పడినట్లే. ప్రస్తుతం లోక్‌సభలో 74 మంది మహిళా ఎంపీలు ఉన్నారు.. లోక్‌సభ మొత్తం సభ్యుల సంఖ్య 534లో ఇది కేవలం 13.8 శాతం మాత్రమే.. జనాభాలో సగభాగం ఉన్న స్త్రీలు దేశాన్ని శాసించే లోక్‌సభలో ఇంత తక్కువ ప్రాతినిధ్యం కలిగి ఉండటం ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదు. 33 శాతం రిజర్వేషన్ అమలులోకి వస్తే, ఇప్పుడున్న సీట్ల పరంగా లోక్‌సభలో మహిళల సంఖ్య ఒకేసారి 180కి పెరుగుతుంది. ఓబీసీ వర్గాలు ఇప్పటికే అనేక అడ్డంకులను, ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో ఆర్థికంగా బలమైన వర్గాలకు చెందిన మహిళలు ఎన్నికల్లో సులభంగా పోటీ చేసే స్థితిలో ఉన్నారు.. వారికి అవసరమైన వనరులు, మద్దతు, వ్యవస్థాపక బలం అందుబాటులో ఉంటాయి. కానీ ఓబీసీ మహిళలు మాత్రం ఆర్థిక వనరుల కొరత, సామాజిక అడ్డంకులు, రాజకీయ పరిచయాల లోపం వంటి సమస్యలను ఎదుర్కొంటూ ముందుకు రావాల్సి వస్తోంది. రిజర్వేషన్ ఉన్నప్పటికీ, పోటీ చేయడానికి అవసరమైన వనరులు లేకపోతే ఆ రిజర్వేషన్ ఎంతవరకు ప్రయోజనం చేకూరుస్తుంది అందుకే మహిళా రిజర్వేషన్లలో ఓబీసీ మహిళలకు ప్రత్యేకంగా కోటా కల్పించడం అత్యవసరం. ఇది ఒక వర్గానికి ఇచ్చే ప్రత్యేక ప్రయోజనం కాదు. సమాజంలో ఉన్న అసమానతలను సరిచేయడానికి తీసుకోవాల్సిన న్యాయబద్ధమైన చర్య. ఒకవేళ ఈ అంశాన్ని విస్మరిస్తే, మహిళా రిజర్వేషన్లు ప్రధానంగా అగ్రవర్గ మహిళలకే పరిమితమయ్యే ప్రమాదం ఉంది. కేంద్ర ప్రభుత్వం ఈ అంశాన్ని సమగ్రంగా పరిశీలించాలి. రాజకీయ పార్టీల బాధ్యత కూడా కీలకం. టికెట్లు కేటాయించే సమయంలో ఓబీసీ మహిళలకు ప్రాధాన్యం ఇవ్వాలి. మహిళా సాధికారత అనేది సమగ్ర భావన. ఒక మహిళా నేత ఎన్నికల బరిలో ఉంటే మహిళా ఓటింగ్ శాతం పెరగడమే కాకుండా, మౌలిక సమస్యలపై చర్చ జరుగుతుంది. అవకాశాల కోసం ఎదురుచూసే దశ నుంచి, అవకాశాలను శాసించే దశకు మహిళలు చేరుకోవాలి. చట్టసభల్లో మహిళల భాగస్వామ్యం పెరగడం వల్ల పాలనలో మానవత్వం, పారదర్శకత పెరుగుతాయని విశ్లేషకులు భావిస్తున్నారు.. ఈ మార్పు కేవలం అగ్రవర్ణాలకు మాత్రమే పరిమితం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క బీసీ నేతకు ఉంది. అందుకే మహిళా రిజర్వేషన్లలో ఓబీసీ మహిళలకు ప్రత్యేకంగా కోటా కల్పించడం అత్యవసరం. ఇది ఒక వర్గానికి ఇచ్చే ప్రత్యేక ప్రయోజనం కాదు; సమాజంలో ఉన్న అసమానతలను సరిచేయడానికి తీసుకోవాల్సిన న్యాయబద్ధమైన చర్య. ఒకవేళ ఈ అంశాన్ని విస్మరిస్తే, మహిళా రిజర్వేషన్లు ప్రధానంగా అగ్రవర్గ మహిళలకే పరిమితమయ్యే ప్రమాదం ఉంది. కేంద్ర ప్రభుత్వం ఈ అంశాన్ని సమగ్రంగా పరిశీలించాలి. రాజకీయ పార్టీల బాధ్యత కూడా కీలకం - టికెట్లు కేటాయించే సమయంలో ఓబీసీ మహిళలకు ప్రాధాన్యం ఇవ్వాలి. మహిళా సాధికారత అనేది సమగ్ర భావన. ఒక మహిళా నేత ఎన్నికల బరిలో ఉంటే మహిళా ఓటింగ్ శాతం పెరగడమే కాకుండా, మౌలిక సమస్యలపై చర్చ జరుగుతుంది. అవకాశాల కోసం ఎదురుచూసే దశ నుంచి, అవకాశాలను శాసించే దశకు మహిళలు చేరుకోవాలి. చట్టసభల్లో మహిళల భాగస్వామ్యం పెరగడం వల్ల పాలనలో మానవత్వం, పారదర్శకత పెరుగుతాయని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ మార్పు కేవలం అగ్రవర్ణాలకు మాత్రమే పరిమితం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క బీసీ నేతకు ఉంది. మహిళా ప్రజాప్రతినిధుల్లో కోటీశ్వరులే అధికంగా ఉన్నారని ఏడీఆర్ వెల్లడించింది. మొత్తం 464 మంది మహిళా ప్రజాప్రతినిధుల సగటు ఆస్తుల విలువ రూ.17.30 కోట్లు కాగా, మొత్తం ఆస్తుల విలువ రూ.8,234 కోట్లు అని తెలిపింది. అత్యధిక ఆస్తులు కలిగిన మహిళా ఎమ్మెల్యేగా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన టీడీపీ నేత వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఉన్నారు. ఆమె ఆస్తుల విలువ రూ.291 కోట్లుగా ఏడీఆర్ తెలిపింది. ఇంతటి పోటీని తట్టుకుని పేద బీసీలు నిలబడగలరా ఆర్థికంగా బీసీలు ఏ స్థాయిలో ఉన్నారో అందరికీ తెలిసిందే.. ఇప్పుడిప్పుడే కష్టాలను దాటి ముందుకు వస్తున్నారు. అందుకే ఓబీసీ మహిళలకు ప్రత్యేక కోటా తప్పనిసరి చేయాలని డిమాండ్ చేస్తున్నాం. మహిళా రిజర్వేషన్లలో ఓబీసీ మహిళలకు ప్రత్యేక కోటా ఇస్తేనే న్యాయం, ధర్మం.

# ఏ.బి.ఆర్ జన వందనం ప్రత్యేక సంచిక ఘనంగా ఆవిష్కరణ

## గీసుకొండలో సేవా సమాచార విప్లవానికి నాంది

**గీసుగొండ, ఏప్రిల్ 11 అక్షర సవాల్':**గీసుకొండ గ్రామపంచాయతీ కార్యాలయం వేదికగా "సమాచారం -- సేవ -- సమాజ అభివృద్ధి" అనే మహత్తర లక్ష్యంతో రూపొందించిన 'ఏ.బి.ఆర్ జన వందనం' ప్రత్యేక సంచిక (ఏప్రిల్ 2026) ఘనంగా ఆవిష్కరించబడింది. గ్రామ స్థాయిలో సేవా కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతో ఈ ప్రత్యేక సంచిక ప్రారంభం కావడం విశేషంగా నిలిచింది. ఈ సంచికను గీసుకొండ గ్రామ సర్పంచ్ వీరగోని రాజ్ కుమార్, రాంపూర్ సర్పంచ్ రడం భరత్, జిల్లా నాయకులు అల్లం మర్రెడ్డి కలిసి అధికారికంగా ఆవిష్కరించారు.



**సేవా కార్యక్రమాల ప్రచారానికి బలమైన వేదిక**

అల్లం స్వప్న బాలకిషోర్ రెడ్డి సమాజంలోని పేదలు, అవసరమైన వారికి అందిస్తున్న సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా ప్రజలకు చేరవేయాలనే లక్ష్యంతో ఈ ప్రత్యేక సంచికను రూపొందించడం గమనార్హం. గ్రామీణ స్థాయిలో జరుగుతున్న సేవా కార్యక్రమాలపై ప్రజల్లో అవగాహన పెంచడం, ప్రతి ఇంటికి సమాచారం చేరేలా చేయడం ఈ సంచిక ప్రధాన ఉద్దేశ్యంగా నిర్వాహకులు వెల్లడించారు. ఈ సంచిక ద్వారా సేవా కార్యక్రమాల నిరంతర ప్రచారం, ప్రజల భాగస్వామ్యం పెంపొందించడమే లక్ష్యంగా ముందుకు సాగనున్నట్లు తెలిపారు.

**సేవే ముఖ్యమనే భావనతో గోప్యంగా సహకారం -- ప్రత్యేక ఆకర్షణ**

ఈ ప్రాజెక్టు రూపకల్పన వెనుక ఒక అభిమాని స్వచ్ఛందంగా కీలక పాత్ర పోషించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సేవా కార్యక్రమాలు ప్రజలకు మరింత విస్తృతంగా చేరాలని భావించి ఆయన ఈ సంచిక రూపకల్పనలో భాగస్వామ్యం అయినప్పటికీ, వ్యక్తిగత గుర్తింపు ఎక్కడా ప్రస్తావించకూడదని స్పష్టంగా కోరారు. "సేవా కార్యక్రమాలే ప్రజలకు చేరాలి, వ్యక్తిగత ప్రచారం అవసరం లేదు" అనే భావనతో పూర్తిగా గోప్యతను పాటించడం ఈ ప్రాజెక్టుకు మరింత విలువను తెచ్చిందని నిర్వాహక వర్గం పేర్కొంది.

**ప్రజా ప్రతినిధుల అభిప్రాయాలు**

ఈ సందర్భంగా గీసుకొండ గ్రామ సర్పంచ్ వీరగోని రాజ్ కుమార్ మాట్లాడుతూ -- అల్లం స్వప్న బాలకిషోర్ రెడ్డి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని, వాటిని ప్రతి ఇంటికి చేరవేయడంలో ఈ ప్రత్యేక సంచిక కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. రాంపూర్ సర్పంచ్ రడం భరత్ మాట్లాడుతూ -- కష్టాల్లో ఉన్నవారికి అండగా నిలవడం, భరోసా కల్పించడం వంటి కార్యక్రమాలు సమాజ అభివృద్ధికి మార్గదర్శకమని పేర్కొన్నారు. ఈ సంచిక ద్వారా అవి మరింత బలంగా ప్రజల్లోకి వెళ్తాయని అన్నారు. జిల్లా నాయకులు అల్లం మర్రెడ్డి మాట్లాడుతూ -- అల్లం బాలకిషోర్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా జరుగుతున్న సేవా కార్యక్రమాలను సమగ్రంగా ప్రజలకు పరిచయం చేయడంలో ఈ సంచిక ఒక శక్తివంతమైన వేదికగా నిలుస్తుందని తెలిపారు. ప్రతి నెలా ఈ సంచికను ప్రచురించి ప్రతి ఇంటికి చేరవేయాలనే సంకల్పం ప్రశంసనీయమని అన్నారు.

**పలువురు ప్రజాప్రతినిధుల పాల్గొనడం**

ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ సర్పంచులు, సొసైటీ మాజీ చైర్మన్‌లు, రాజకీయ నాయకులు, మీడియా ప్రతినిధులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సేవా కార్యక్రమాలపై ప్రజల్లో ఆసక్తి పెరుగుతుందని పలువురు అభిప్రాయపడ్డారు. గ్రామీణ సేవా సమాచారానికి కొత్త దిశగా 'ఏ.బి.ఆర్ జన వందనం' ఈ ప్రత్యేక సంచిక కేవలం ప్రచురణ మాత్రమే కాకుండా, గ్రామీణ స్థాయిలో సేవా కార్యక్రమాలను ప్రజల గడప వరకు తీసుకెళ్లే ఒక శక్తివంతమైన సమాచార వేదికగా నిలుస్తుందనే ఆశాభావం వ్యక్తమైంది.47

### తహసీల్దార్ కార్యాలయం సమీపంలో పగలే

# బహిరంగంగా మట్టి తరలిస్తున్న ట్రాక్టర్

## - అధికారులు మాత్రం నిశ్శబ్దం

## ఏజెన్సీలో మట్టి మాఫియా విజృంభణ-అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం

**గూడూరు, ఏప్రిల్ 11 అక్షర సవాల్:** ఏజెన్సీ ప్రాంతంలో మట్టి మాఫియా ఆగడాలు రోజురోజుకు పెరుగుతూ ప్రకృతి వనరుల దోపిడి పతాక స్థాయికి చేరిందని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాల్లో అక్రమ మట్టి తవ్వకాలు యథేచ్ఛగా కొనసాగుతున్నప్పటికీ,సంబంధిత అధికారులు కనీసం స్పందించడం లేదని ఆరోపిస్తున్నారు. పీసా చట్టం అమలులో ఉన్నప్పటికీ, తహసీల్దార్ కార్యాలయం ఎదుటే పగలు బహిరంగంగా మట్టి తరలింపులు జరుగుతున్నా అధికారులు చోద్యం చూస్తుండటం పరిస్థితి ఎంత దారుణంగా ఉందో స్పష్టం చేస్తోంది.



**ఏజెన్సీలో మట్టి మాఫియా సెగ..**

అధికారుల కనుసైగల్లో మాఫియా ఆగడాలు.......పార్టీ నేతల అండదండలతో మట్టి మాఫియా దందా బహిరంగంగానే కొనసాగుతోంది. అధికారుల కనుసైగలతోనే ఈ అక్రమాలు సాగుతున్నాయన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. పర్యవేక్షణ పూర్తిగా కరువై, "మీరేం చేసినా మాకేం కాదు" అన్న ధోరణితో మాఫియా విర్రవీగుతోందని గ్రామస్తులు మండిపడుతున్నారు.

**పాతాళానికి పడిపోతున్న భూగర్భ జలాలు.....**

విచక్షణారహిత తవ్వకాల కారణంగా భూగర్భ జలాలు ప్రమాదకర స్థాయిలో పడిపోతున్నాయి.సారవంతమైన గిరిజన భూములు పనికిరాకుండా మారిపోతుండగా,భవిష్యత్ తరాలకు నీటి సంక్షోభం ముప్పుగా మారుతోంది.అటవీ ప్రాంతంలో ఉన్న చెరువు ను లక్షల రూపాయలకు అమ్ముకున్న వైనం.. అటవీ ప్రాంతాల్లోని చెరువులను సైతం లక్షల రూపాయలకు అక్రమంగా విక్రయిస్తున్నారన్న ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. గిరిజనుల ఆస్తులైన ప్రకృతి వనరులను కొందరు స్వార్థ ప్రయోజనాల కోసం దోపిడీ చేస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ప్రకృతి వనరుల దోపిడి పతాక స్థాయికి చేరింది. గూడూరు మండల కేంద్రంలో సాగుతున్న అక్రమ మట్టి తవ్వకాలు స్థానికంగా కలకలం రేపుతున్నప్పటికీ, అధికారుల అండదండలతో ఈ దందా యథేచ్ఛగా కొనసాగుతోంది. ప్రజలు ప్రశ్నించలేని పరిస్థితి ఏర్పడటం ప్రజాస్వామ్యానికి తీవ్ర దెబ్బగా మారింది.

**అధికారి అహంకారం -- ప్రజాస్వామ్యం అపహాస్యం**

మట్టి తవ్వకాలను ప్రశ్నించిన సామాన్య ప్రజలపై కొందరు అధికారులు ఒత్తిడి తెస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇరిగేషన్ అధికారుల అనుమతులతో, రాజకీయ నేతల అండతో ఈ దందా నడుస్తోందని, బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్న అధికారుల తీరుపై సర్వత్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రజా ప్రతినిధుల పేర్లను అడ్డంగా పెట్టుకుని చట్టాలను చుట్టంలా చుట్టేస్తున్నారని ఆరోపిస్తున్నారు.

**పర్యావరణానికి మట్టి గండం......**

విచక్షణారహితంగా సాగుతున్న తవ్వకాల వల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతింటోంది. సారవంతమైన గిరిజన భూములు నాశనమవుతుండగా, భూగర్భ జలమట్టం భారీగా పడిపోతోంది. పీసా చట్టం, 1/70 చట్టాలను అమలు చేయాల్సిన అధికారులే మట్టి మాఫియాతో చేతులు కలుపుతున్నారన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కార్యాలయాల ముందు నుంచే అక్రమ మట్టి దందా సాగుతున్నా పట్టించుకోకపోవడం వెనుక కారణాలపై ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. అధికార గర్వంతో విర్రవీగుతున్న రాజకీయ నేతలు, వారి మాటలు విని మాఫియాకు సహకరిస్తున్న అధికారులను అడ్డుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్ తక్షణమే జోక్యం చేసుకుని అక్రమ మట్టి తవ్వకాలను పూర్తిగా అరికట్టి, ఏజెన్సీ చట్టాలను కఠినంగా అమలు చేయాలని ప్రజలు కోరుతున్నారు. లేని పక్షంలో పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరిస్తున్నారు.

# అమెరికా వాణిజ్య ఒప్పందంతో రైతాంగానికి ముప్పు..

**రైతు సంఘాల మహాధర్నా పిలుపు**

**ఏప్రిల్ 13న ఇందిరా పార్క్ వద్ద భారీ ధర్నా**

**కార్పొరేట్ శక్తులకు వ్యవసాయాన్ని తాకట్టు పెడుతున్న కేంద్రం అంటూ విమర్శలు**

**హనుమకొండ, ఏప్రిల్ 11 అక్షర సవాల్:** భారత్--అమెరికా వాణిజ్య ఒప్పందాల ప్రభావంతో దేశీయ వ్యవసాయం తీవ్రంగా దెబ్బతిని రైతాంగం సంక్షోభంలోకి నెట్టివేయబడే ప్రమాదం ఉందని రైతు సంఘాల నాయకులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. అమెరికా ఉత్పత్తులకు సుంక రాయితీలు కల్పించడం వల్ల దేశీయ రైతుల జీవనోపాధిపై తీవ్రమైన ప్రభావం పడుతుందని వారు హెచ్చరించారు. ఈ నేపథ్యంలో శనివారం సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) ఆధ్వర్యంలో జిల్లా రైతు సంఘాల సమావేశం జిల్లా కన్వీనర్ కుసుంబా బాబురావు అధ్యక్షతన అబ్బనికుంట రైతు భవన్‌లో జరిగింది. సమావేశంలో ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్, ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి రాచర్ల బాలరాజు, ఏఐపీకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్ర సూరి, ఏఐకేఎస్ జిల్లా కార్యదర్శి చుక్క మొగిలి పాల్గొని ప్రచార కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అమెరికా ఒత్తిడులకు లొంగి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. దేశీయ ఉత్పత్తులు అమెరికాకు ఎగుమతి చేస్తే 18 శాతం వరకు సుంకాలు విధిస్తుండగా, అమెరికా వ్యవసాయ ఉత్పత్తులు భారత్‌కు దాదాపు సున్నా సుంకంతో రావడానికి మార్గం సుగమం చేయడం రైతాంగానికి అన్యాయమని మండిపడ్డారు. ఇలాంటి ఒప్పందాల వల్ల దేశీయ పత్తి, ధాన్యం, నూనెగింజల ధరలు తీవ్రంగా పడిపోయే ప్రమాదం ఉందని, ఇప్పటికే పత్తిపై దిగుమతి సుంకాల సడలింపులతో రైతులు నష్టపోయారని గుర్తు చేశారు. దీనికి తోడు నూతన విత్తన చట్టం, విద్యుత్ చట్ట సవరణలు రైతాంగంపై మరింత భారం మోపుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు వ్యతిరేక విధానాలను వెంటనే ఉపసంహరించుకోవాలని, అన్ని పంటలకు చట్టబద్ధమైన కనీస మద్దతు ధర (ఎంఎస్పీ) హామీ ఇవ్వాలని, రుణ విముక్తి చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. అలాగే వి.బి.జి--రాంజీ తరహా పథకాలను రద్దు చేసి, పాత ఉపాధి హామీ చట్టాన్ని యథాతథంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ డిమాండ్ల సాధన కోసం ఈ నెల 13న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద నిర్వహించనున్న మహాధర్నాకు రైతులు భారీగా తరలిరావాలని నాయకులు పిలుపునిచ్చారు. సమావేశంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల రాజన్నతో పాటు పలువురు రైతు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# రామన్నపేటలో దొంగల హల్ చల్

**వరంగల్ క్రైమ్,అక్షర సవాల్:** వరంగల్ నగరంలోని రామన్నపేట పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం రాత్రి రామన్నపేటలో నివసిస్తున్న నార్లగిరి నీలమ్మ (65 సంవత్సరాలు) వృద్ధురాలి మెడలోని గొలుసును దొంగలు లాక్కొని హల్ చల్ సృష్టించారు. ఘటనను సమీపంలో నివసించే ఒక మహిళ (బేబీ) ప్రత్యక్షంగా గమనించినట్లు సమాచారం. బాధితురాలు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గుర్తుతెలియని వ్యక్తి వెనుక నుండి అనుసరిస్తూ వచ్చి, ఇంటి వద్దకు చేరుకున్న వెంటనే ఆమె మెడలో ఉన్న సుమారు 2 తులాల బంగారు పుస్తెల తాడును అకస్మాత్తుగా లాక్కుని కింద పడేసి పారిపోయాడని బాధితురాలు వాపోతోంది. బంగారం విలువ సుమారు రూ 150,000 వరకు ఉండవచ్చుని పోలీసుల అంచనా బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, నిందితుడిని గుర్తించేందుకు ప్రత్యేక బృందాలతో దర్యాప్తు చేపట్టారు. పరిసర ప్రాంతాల్లోని సీసీటీవీ దృశ్యాలను పరిశీలిస్తూ, నిందితుడిని త్వరలో పట్టుకునే దిశగా చర్యలు కొనసాగిస్తున్నట్లు సీఐ కర్ణాకర్ తెలిపారు.

# ఉద్యమ ఫోరంలో రఘుకు కీలక పోస్టు

**వరంగల్ జిల్లా అధికార ప్రతినిధిగా నియామకం...**

**ఉద్యమకారుల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర నాయకత్వం దిశానిర్దేశం**



**వరంగల్, ఏప్రిల్ 11 అక్షర సవాల్:** ఉమ్మడి వరంగల్ జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధికార ప్రతినిధిగా గుర్రం రఘు నియమితులయ్యారు. ఈ మేరకు ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, అడ్వకేట్ నందగిరి రజనీకాంత్ శనివారం అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నియామకంతో జిల్లాలో తెలంగాణ ఉద్యమకారుల సమస్యలు, సంక్షేమ అంశాలు మరింత బలంగా ప్రభుత్వ దృష్టికి వెళ్లే అవకాశముందని ఫోరం నాయకులు అభిప్రాయపడుతున్నారు. రాష్ట్ర నాయకత్వం జారీ చేసిన ఆదేశాల మేరకు ఉద్యమకారుల సంక్షేమం, వారి ఆత్మగౌరవ పరిరక్షణతో పాటు తెలంగాణ పునర్నిర్మాణ లక్ష్యాల సాధన కోసం నిరంతరం కృషి చేయాలని కొత్త బాధ్యులకు సూచించింది. అదేవిధంగా, తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీల అమలు దిశగా కొత్త కార్యవర్గం చురుకైన పాత్ర పోషించాలని స్పష్టం చేసింది. జిల్లాలో ఉద్యమకారుల హక్కులు, సంక్షేమ పథకాల సాధనలో గుర్రం రఘు సమర్థవంతంగా పనిచేస్తారని ఫోరం రాష్ట్ర నాయకత్వం విశ్వాసం వ్యక్తం చేసింది. ఈ నియామకం ఉద్యమకారుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపడంతో పాటు, జిల్లాలో ఫోరం కార్యకలాపాలకు మరింత వేగం తీసుకురానుందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎంపీ అజ్మీరా సీతారాం నాయక్, ఐ అ పి ఆర్ జె డి డి ఎస్ జగన్ నాయక్...





**వరంగల్ ఏప్రిల్ 11 అక్షర సవాల్ :** వరంగల్ జిల్లా ఉప్పర్ పల్లి క్రాస్ కళ్యాణ లక్ష్మి గార్డెన్స్ కట్ర్యాల లో ధరావత్ సుజాత రాంచందర్ నాయక్ కుమారుడు ఉదయ్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ భద్రమ్మ హమ్యా నాయక్ పుత్రిక తో వివాహ మహోత్సవం కు ముఖ్య నాయకులు హాజరై నూతన వధూవరులను శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీ అజ్మీర సీతారాం నాయక్,ఐ అండ్ పి ఆర్ జాయింట్ డైరెక్టర్ డి ఎస్ జగన్ నాయక్, బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వి ఎన్ నాయక్, మాజీ జెడ్పిటిసి గుగులోత్ వీరమ్మ గోపి సింగ్, ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బాదావత్ బాలాజీ నాయక్, లంబాడీల ఐక్యవేదిక లైవ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా పల్లవి రాజు నాయక్, సీనియర్ జర్నలిస్టు భూక్య శ్రవణ్ కుమార్, రెవెన్యూ డిపార్ట్మెంట్ ఆర్ ఐ పోరిక సునీల్ కుమార్, జై సింగ్ రాథోడ్, రాధా రాజు నాయక్, వీరు నాయక్, రతన్ సింగ్, తిరుపతి, యాకూబ్ నాయక్, వాలు నాయక్, రవినాథ్, బంధుమిత్రులు ముఖ్య నాయకులు వివిధ కుల సంఘాల నాయకులు రాజకీయ నాయకులు మొదలైన వారు పాల్గొని నూతన వధూవరులను శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు.

## స్నేహితుడి కుటుంబానికి అండగా.... ఆర్థిక సహాయం అందజేసిన మిత్రబృందం



**గూడూరు, ఏప్రిల్ 11 అక్షర సవాల్ :** మానుకోట జిల్లా గూడూరు మండలం గోవిందాపురం గ్రామంలో మృతి చెందిన చిన్ననాటి మిత్రునికి ఆర్థిక సహాయం చిన్ననాటి నుంచి ఆడిపాడి, చదువుకున్న స్నేహితుడి అకాల మరణాన్ని ఆ మిత్ర బృందం జీర్ణించుకోలేకపోయింది. ఆ స్నేహితుడి కుటుంబానికి అండగా నిలవాలని భావించారు. అందరూ కలిసి శనివారం రూ.76 వేలను మిత్రుడి కుటుంబానికి అందజేసి తన స్నేహాన్ని చాటుకున్నారు. గూడూరు మండలం గోవిందపురం గ్రామానికి చెందిన మల్లికార్జున్ అనే మిత్రుడు ఇటీవల అనారోగ్యంతో చనిపోయాడు. అతనికి భార్య, కూతురు, వృద్ధాప్యంతో బాధపడుతున్న తల్లిదండ్రులు ఉన్నారు. మిత్రుడి మరణాన్ని తెలుసుకున్న అతని గూడూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 2001-2002 ఎస్సెస్సీ బ్యాచ్ మిత్రులందరూ కలిసి స్నేహితునితో గడిపిన జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. అనంతరం అతని కుటుంబానికి రూ.76 వేల చెక్కును అందజేశారు. కుటుంబానికి మనోధైర్యం కల్పించారు.కార్యక్రమంలో గుర్రపు యాకాంబ్రం, పెసరి శివ, మేరెడ్డి సురేందర్, కోలా శ్రీనివాస్, కామగాని నవీన్, గడిలా రాజు, బిజ్జా కరుణాకర్, యాకూబ్ పాషా,బీరయ్య, పుట్ట వెంకటేశ్వర్లు, రాజేందర్, మోహన్, రామ్ సింగ్, సమ్మయ్య, కొత్త రమేష్, సుధాకర్, లక్ పతి, సక్రం, వెంకన్న, శంకర్, పొన్నాల స్వామి, గడ్డం హరికృష్ణ, బిచ్చ, బాలు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో ప్రమాదవశాత్తు పడి యువకుడు మృతి...

**గ్రీన్ సిటీ రోడ్ నం.4 వద్ద ఘటన... కేసు నమోదు చేసిన గీసుగొండ పోలీసులు**

**గీసుగొండ, ఏప్రిల్ 11 అక్షర సవాల్:** గీసుగొండ మండల పరిధిలోని 100 ఫీట్ల రోడ్డుకు సమీపంలోని గ్రీన్ సిటీ రోడ్ నంబర్--4 వద్ద శనివారం విషాద ఘటన చోటుచేసుకుంది. మద్యం మత్తులో ప్రమాదవశాత్తు రోడ్డుపక్కనున్న ఖాళీ స్థలంలో పడిపోవడంతో ఓ యువకుడు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం, వరంగల్ శాంతినగర్ ఎల్బీనగర్‌కు చెందిన మహమ్మద్ అసిఫ్ (32), అజాం కుమారుడు, మద్యానికి బానిసగా ఉండేవాడని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. శనివారం మధ్యాహ్నం సుమారు 3 గంటల సమయంలో 100 ఫీట్ల రోడ్డు సమీపంలోని గ్రీన్ సిటీ రోడ్ నంబర్--4 పక్కన మద్యం సేవించిన అనంతరం మత్తులో రోడ్డుపక్కనున్న ఖాళీ స్థలంలో ప్రమాదవశాత్తు పడిపోయి అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం. ఈ ఘటనపై మృతుడి అన్న ఎం.డి. అంజాద్ పాషా ఫిర్యాదు మేరకు గీసుగొండ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ విషయాన్ని సీఐ డి. విశ్వేశ్వర్ ఒక పత్రికా ప్రకటనలో వెల్లడించారు.

# జగిత్యాల తర్వాత జనంలోకి కేసీఆర్

**హైదరాబాద్, ఏప్రిల్ 11:**బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ త్వరలో మళ్లీ ప్రజాక్షేత్రంలోకి రానున్నట్లు ఆ పార్టీ నేతలు తెలిపారు. సిద్దిపేట జిల్లా ఎర్రవల్లి గ్రామంలోని మాజీ సీఎం కేసీఆర్ వ్యవసాయ క్షేత్రం లో బీఆర్ఎస్ నేతలు కొప్పుల ఈశ్వర్, ఎల్ రమణ ఆయనతో భేటీ అయ్యారు. అనంత రం ఫామ్‌హౌస్ వద్ద వారు మీడియాతో మాట్లాడారు. ఈనెల 20వ తేదీ లోపే మాజీమంత్రి జీవన్‌రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్ సమ క్షంలో బీఆర్ఎస్‌లో చేరనున్నట్లు తెలిపారు.ఈ మేరకు కేసీఆర్‌ను జీవన్‌రెడ్డి కలిసి వెళ్లినట్లు తెలిపారు. జగిత్యాలలో భారీ బహి రంగ సభలో ఈ చేరికలు జరగనున్నాయని, రాష్ట్రంలో రైతు సమస్యలు, ప్రజా సమస్యలపై దృష్టి సారిస్తూ ఈ సభను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్లీనరీకి ముందే మరిన్ని చేరికలు ఉంటా యన్నారు. కేసీఆర్‌తో కలిసి పనిచేయడానికి జీవన్‌రెడ్డి ముందుకు వచ్చారని, ఆయనకు పార్టీలో తగిన ప్రాధాన్యత కల్పిస్తామని కేసీఆర్ హామీ ఇచ్చినట్లు తెలిపారు.'అన్నా.. నన్ను దేవుడే పంపిండు మీతో కలిసి పని చేయమని' అని మాజీ మంత్రి జీవన్‌రెడ్డి అన్నారు. -బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌తో ఎర్రవెల్లి నివాసంలో మాజీమంత్రి జీవన్‌రెడ్డి శుక్రవారం మర్యాదపూర్వక భేటీ అయ్యారు. ఎర్రవెల్లి నివా సానికి చేరుకున్న జీవన్‌రెడ్డికి వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు, పార్టీ ముఖ్య నేతలు పుష్పగుచ్ఛాలందించి సాదరంగా ఆహ్వానించారు.కేసీఆర్‌తో కలిసిన సంద ర్భంలో జీవన్‌రెడ్డి భావోద్వేగానికి లోనయ్యారు. నిరంతరం తన నియోజకవర్గం, జిల్లా ప్రజలు, రైతుల గురించి ఆలోచన చేసే



రైతు నాయకుడు, తెలంగాణ తనానినికి దర్పణంగా నిలిచే మాజీ మంత్రి జీవన్ రెడ్డి., తెలంగాణ సాధకుడు, రైతు బాంధవుడు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కలయిక సందర్భంగా భావోద్వేగ వాతావరణం నెలకొంది... 'తెలంగాణకు నష్టం జరుగుతున్న సమయంలో మీతో కలిసి పనిచేయాల్సిన అవ సరమున్నదని, మీతో కలిసి పనిచేయమని దేవుడే నన్ను మీదగ్గరికి పంపించిండు. అన్నా. చాలా గ్యాప్ తర్వాత ఇన్నాళ్లకైనా మీతో కలిసిపనిచేసే అవకాశం రావడం సంతోషంగా వుంది అన్నా..' అంటూ తన మనసులోని మాటను భావోద్వేగంతో వ్యక్తం చేశారు. జీవన్‌రెడ్డిని అప్యాయంగా దగ్గరికి తీసుకున్న కేసీఆర్ హృద యపూర్వకంగా ఆలింగనం చేసుకొని, దుశ్శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం ఇచ్చి ఆహ్వానించారు. కాసేపు ఇష్టాగోష్టి తర్వాత జీవన్‌రెడ్డి బృందాన్ని లంచ్‌కు కేసీఆర్ ఆహ్వానించారు. ప్రస్తుతం పీసీసీ అనేది కేవలం సీఎం ఆదేశాలను అమలుచేసే ఒక విభాగంగా మారిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 'పీసీసీ చేసే తప్పులకు చివరకు ఏఐసీసీని నిందించడం సరికాదని హితవు పలికారు. పార్టీ మాత్రమే కాదు, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఇప్పుడు తిరోగమనంలో పయనిస్తోందని విశ్లేషించారు. అధికార పార్టీ నుంచి ప్రతిపక్షంలోకి ఎం దుకు వెళ్తున్నానో మీకే తెలియాలంటూ కాంగ్రెస్ నేతలకు చురకలు అంటించారు.మొదటి సంవత్సరం 2 లక్షల ఉద్యోగాలు అని అన్నారు.. రెండో సంవత్సరం 1 లక్ష ఉద్యోగాలు అని అన్నారు, ఏమైంది? అని ప్రభు త్వాన్ని నిలదీశారు. పదవుల కోసమే బీఆర్ఎస్ పార్టీలోకి వెళ్లాలంటే తాను ఆరోజే వెళ్ళేవాడినని, కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చనందుకు, ప్రజల పక్షాన పోరాడేందుకు తాను బీఆర్ఎస్ పార్టీలోకి వెళ్లేందుకు నిర్ణయించు కున్నానని జీవన్‌రెడ్డి తెలిపారు.త్వరలోనే జగిత్యాలలో భారీ బహిరంగ సభ పెట్టి కేసీఆర్ సమక్షంలో తాను బీఆర్ఎస్‌లో చేరుతానని జీవన్‌రెడ్డి స్పష్టం చేశారు. దాదాపు 5 గంటలపాటు కేసీఆర్‌తో జీవన్‌రెడ్డి చర్చించారు. ఈ సందర్భంగా జీవన్‌రెడ్డికి పార్టీలో సముచిత ప్రాధాన్యం ఇస్తామని కేసీఆర్ హామీ ఇచ్చారు. జగిత్యాలలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా రావాలని జీవన్‌రెడ్డి ఆహ్వానించగా గులాబీ అధినేత సాను కూలంగా స్పందించారని సమాచారం.

## బీసీ ఉప కోటా కోసం కేంద్రం వెన్నులో

# వణుకు పుట్టేలా ఉద్యమం:కవిత

**హైదరాబాద్:**మహత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి న జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, జాగృతి నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు.కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ పూలే మళ్లీ పుట్టాడా అనే స్థాయిలో జాగృతి బీసీల కోసం పని చేస్తుంది. మహిళ రిజర్వేషన్ల బిల్లులో బీసీ ఉపకోటా లేకపోవటమంటే పాలకులకు భయం లేనట్లే. బీసీ ఉప కోటా కోసం కేంద్రం వెన్నులో వణుకు పుట్టేలా ఉద్యమం చేద్దామని అన్నారు.బీసీ ఉపకోటా వచ్చే వరకు కూడా జాగృతి పోరాటం కొనసాగిస్తుంది. మహత్మా పూలే విగ్రహ ఏర్పాటులో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది . ఆయన ఆశయాలను సాధించేలా పోరాటం చేయటమే నిజమైన నివాళి. చట్టసభల్లో మహిళా కోటాలో బీసీ మహిళలకు ఉప కోటా కోసం పూలే మళ్లీ పుట్టారా అన్నట్లుగా కేంద్రం వెన్నులో వణుకు పుట్టేలా తెలంగాణ జాగృతి ఉద్యమిస్తుంది. ఈ నెల 16, 17, 18 న మహిళ బిల్లుపై పార్లమెంట్ లో చర్చ జరగనుంది. అవసరమైతే ఢిల్లీకి వెళ్లి అన్ని పార్టీల వారితో ఈ అంశంపై మాట్లాడుతా. అధికారం, ఎంపీల బలం ఉందని ఇప్పుడు బిల్లు పాస్ చేసుకుంటే చూస్తూ ఊరుకోం. బీసీ మహిళలకు ఉపకోటా వచ్చే వరకు పోరాటం చేస్తాం. పూలే విగ్రహాన్ని ఆయన జయంతి రోజు వరకు పూర్తి చేయాలని మనం ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చాం. కానీ ఈ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఇప్పటికీ కూడా విగ్రహం ఏర్పాటు చేయలేదు. అసెంబ్లీలో పూలే విగ్రహం పెట్టాలని కోరితే ట్యాంక్ బండ్ వద్ద పెడతామని చెప్పారు. ఇది పాక్షిక విజయమే అయిన సరే ట్యాంక్ బండ్ వద్ద పూలే గారి విగ్రహం పెట్టాలని కోరామని అన్నారు.కానీ ఇప్పటి వరకు కూడా విగ్రహాన్ని పూర్తి చేయలేదు. అంబేద్కర్ జయంతి నాటికైనా పూలే విగ్రహాన్ని పూర్తి చేయాలని డిమాండ్ చేస్తున్నా. మహత్మా జ్యోతిరావు పూలే ఎన్ని కష్టాలు వచ్చిన సరే వెన్ను చూపకుండా పోరాడిన త్యాగధనులు. ఏ విప్లవం వచ్చిన సరే త్యాగం పునాదిగా ఉంటుంది. సమాజంలో మార్పు తేవాలంటే ముందు ఆ మార్పు మన నుంచే మొదలుకావాలి. మనం చేపట్టే బాట కూడా ముళ్లబాట మాదిరిగానే ఉంటుంది. ముందు మనల్ని



ఒప్పుకోరు. పూలే కి కూడా అదే జరిగింది. ఎన్ని అవమానాలు ఎదురైన సరే ఆయన నమ్ముకున్న తోవను వదలిపెట్టలేదు. అందుకే ఇన్నేళ్ల తర్వాత కూడా ఆయనను మనం గుర్తు చేసుకుంటున్నాం. పూలే కి నిజమైన నివాళి అంటే ఆయన చెప్పిన సామాజిక న్యాయం కోసం అహర్నిశలు పనిచేయటమేనని అన్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో

# ఆరెంజ్ అలెర్ట్...

**హైదరాబాద్, ఏప్రిల్ 11:**ఎండ తీవ్రత, వడగాల్పులపై ఏపీ ప్రజలకు వాతావరణశాఖ తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. రాష్ట్రంలో వాతావరణ పరిస్థితులపై ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ ప్రకటన జారీ చేశారు. ఏప్రిల్ 11వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా భానుడి ప్రతాపం, వడగాల్పులు తీవ్ర స్థాయిలో ఉండే అవకాశముందని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. శనివారం ఉత్తరాంధ్ర, కోస్తా, రాయలసీమలో వేడి గాలులు బలంగా వీసే అవకాశముందని, గరిష్ట ఉష్ణోగ్రతలు తారాస్థాయిలో నమోదవుతాయని అంచనా వేశారు. కాకినాడ జిల్లాలోని 2, తూర్పుగోదావరి జిల్లాలో 4, ఎన్టీఆర్ జిల్లాలో 3, ఏలూరు జిల్లాలో 3, అనకాపల్లి జిల్లాలో 5, పోలవరం జిల్లాలో 6, పార్వతీపురం మన్యం జిల్లాలో 14, అల్లూరి సీతారామరాజు జిల్లాలో 1, విజయనగరం జిల్లాలో 20, శ్రీకాకుళం జిల్లాలో 8 మండలాల్లో వడగాలులు వీస్తాయని హెచ్చరించారు.ఇక ఎన్టీఆర్ జిల్లాలో 3 మండలాల్లో వడగాల్పులు ఇవాళ వీస్తాయని, ఇక 79 మండలాల్లో వీటి ప్రభావం ఉంటుందని వాతావరణశాఖ తెలిపింది. ఇక ఆదివారం 93 మండలాల్లో వడగాల్పుల తీవ్రత కొనసాగుతుందని స్పష్టం చేసింది. ఇక శుక్రవారం ఉష్ణోగ్రతల విషయానికొస్తే.. కాకినాడ జిల్లా కరపలో 44.1 డిగ్రీల అత్యధిక ఉష్ణోగ్రత నమోదవ్వగా.. కడపలో 43.6 డిగ్రీల ఉష్ణోగ్రత, పశ్చిమగోదావరి జిల్లా పోడూరులో 42.9 డిగ్రీల ఉష్ణోగ్రత, తిరుపతి జిల్లాలోని వరదయ్యపాలెంలో 42.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు వాతావరణశాఖ వివరాలు వెల్లడించింది. ఇక రాష్ట్రంలోని 22 జిల్లాల్లో 40 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అటు నేడు ఏపీలోని విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు, విజయనగరం జిల్లాలో పిడుగులతో కూడిన తేలికపాటి వానలు పడతాయని అంచనా వేసింది.



**తెలంగాణకు ఆరెంజ్ అలర్ట్**

ఇక తెలంగాణలో రాబోయే మూడు నుంచి నాలుగు రోజుల పాటు ఎండ తీవ్రత పెరిగే అవకాశముందని ఈ మేరకు హైదరాబాద్ వాతావరణశాఖ తెలిపింది. ఈ మేరకు పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఉష్ణోగ్రతలు 41 నుంచి 44 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదవుతాయని అంచనా వేసింది. పలు జిల్లాల్లో ఇప్పటికే గరిష్ట ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకుపైగా నమోదయ్యాయి. ఇక నిజామాబాద్, ఆదిలాబాద్, నల్లగొండ, ఖమ్మం, ఆదిలాబాద్, మహబూబ్ నగర్ జిల్లాల్లో ఉష్ణోగ్రతలు పెరుగుతాయని వాతావరణశాఖ అధికారులు పేర్కొన్నారు. ఎండల క్రమంలో మధ్యాహ్నం వేళల్లో వృద్దులు, పిల్లలు బయటకు రాకపోవడం మంచిదని సూచించింది. అత్యవసరమై బయటకు వస్తే పలు జాగ్రత్తలు పాటించాలని సూచించింది. గర్భిణులు కూడా జాగ్రత్తలు పాటించాలని, వడదెబ్బ బారిన పడకుండా తగిన సూచనలు పాటించాలని సూచించింది. కాగా తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటికే ఎండలు దంచికొడుతుండగా.. రానున్న మరికొద్ది రోజుల్లో మరింత పెరిగే అవకాశముంది.

## ఈ నెల 20 న జగిత్యాలలో కేసీఆర్ సభ

**సభాస్థలాన్ని పరిశీలించిన బీఆర్ఎస్ నేతలు**

**జగిత్యాల:**జగిత్యాల జిల్లా కేంద్రంలో ఈ నెల 20వ తేదీన నిర్వహించనున్న మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బహిరంగ సభకు సంబంధించి మోతె రోడ్డు పక్కన గల స్థలాన్ని మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్, జీవన్ రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షుడు విద్యాసాగర్ రావు, ఎమ్మెల్సీ ఎల్. రమణ పరిశీలించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ రెండేళ్లలోనే రాష్ట్రం అస్తవ్యస్తంగా మారిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో ఒక్కటినీ కూడా నెరవేర్చలేదన్నారు.జగిత్యాల సభతో ప్రభుత్వానికి కనువిప్పు కలిగిస్తామని తెలిపారు. జీవన్ రెడ్డి చేరికతో ఉత్తర తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీకి మరింత బలం చేకూరిందన్నారు. జగిత్యాల సభను భారీగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ సభకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హాజరవుతారని, లక్ష మందితో సభ నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, మాజీ జెడ్పీ చైర్మన్ దావా వసంత సురేష్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ జెడ్పీ చైర్పర్సన్ తుల ఉమ, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, లోక బాపురెడ్డి, పట్టణ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## పూలేకు నివాళులు

**హైదరాబాద్:** మహత్మ జ్యోతిరాబాపూలే 199 వ జయంతి పురస్కరించుకొని అంబర్పేటలోని ఆయన విగ్రహానికి కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి, మాజీ ఎంపీ వి హనుమంతరావు, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ పూలమాల వేసిన నివాళ్ళు అర్పించారు.జయంతి సందర్భంగా నోటు బుక్స్ పంపిణీ చేశారు.కిషన్ రెడ్డి మాట్లాడుతూ మహాత్మా గాంధీ తర్వాత మహాత్మా అనే బిరుదాంకితం చేసుకున్న వ్యక్తి జ్యోతిరావు పూలే. జ్యోతిరావు పూలే ఆశయాలతో ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. మహిళాచదువులను ప్రోత్సహించిన వ్యక్తి జ్యోతిరావు పూలే. జ్యోతిరావు పూలే స్ఫూర్తితో రానున్న రోజుల్లో ప్రధాని జన గణన చేపడుతున్నట్లు రెడ్డి తెలిపారు..

# ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు పాలు

**హైదరాబాద్, ఏప్రిల్ 11:**విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు పాలు అందించాలని నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే 1 నుంచి 12వ తరగతి విద్యార్థులు పాలు అందిస్తారు.పంపిణీ కోసం రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి(విజయ డెయిరీ)కి మట్నదటి విడతగా.. రూ.120 కోట్ల ఆర్డర్ ఇచ్చింది ప్రభుత్వం. వచ్చే విద్యా సంవత్సరం జూన్‌లో పాఠశాలలు తెరిచేనాటి నుంచి పాలు సరఫరా చేయాలని చెప్పింది. వచ్చే ఏడాది నుంచి రాష్ట్రంలోని ప్రభుత్వం పాఠశాలల్లో చదివే విద్యార్థులకు పాలు అందనున్నాయి. విద్యార్థులకు పాలు పంపిణీ చేయాలని ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆ బాధ్యతలు విజయ డెయిరీకి అప్పగించాలని ఆదేశాలు ఇచ్చారు.ఒకటో తరగతి నుంచి ఇంటర్ వరకు చదువుతున్న విద్యార్థులకు ఉదయంపూట బ్రేక్ ఫాస్ట్‌తోపాటుగా పాలను అందజేయనున్నారు. విద్యార్థుల్లో రక్తహీనతను తగ్గించడం, వారికి పౌష్టికాహార లోపాన్ని నివారించాలని ప్రభుత్వం అనుకుంటోంది. అందులో భాగంగా ఈ పథకాన్ని తీసుకొస్తుంది. జూన్ నెలలో విద్యాసంస్థలు పున:ప్రారంభం అయ్యే సమయానికి ఈ సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకురావాలని విద్యాశాఖ అనుకుంటోంది. రాష్ట్రంలోని లక్షలాది మంది విద్యార్థులకు ఈ పథకం లబ్ధి చేకూరుస్తుంది.ఈ పథకం అమలులో భాగంగా పాల సరఫరా బాధ్యతను ప్రభుత్వ రంగ సంస్థ అయిన విజయ డెయిరీకి అప్పగించారు. ఇందుకు రూ.120 కోట్ల విలువైన భారీ ఆర్డర్‌ను ప్రభుత్వం కేటాయించింది.

# మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి

**వరంగల్, ఏప్రిల్ 11, అక్షర సవాల్ :** సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో న్యూ శాయంపేట సుర్జిత్ నగర్‌లో మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా నాయకులు జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిపిఎం నేత కారు ఉపేందర్ అధ్యక్షతన జరిగిన సమావేశం లో ముఖ్య అతిధిగా పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.చుక్కయ్య మాట్లాడుతూ, సామాజిక ఉద్యమాల పితామహుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని, కుల వివక్షత, అంతరానీ తనం వంటి దురాచారాలపై రాజీలేని పోరాటం నిర్వహించారని అన్నారు. స్త్రీ విద్య కోసం ముఖ్యంగా తక్కువ కులాల బాలికల కోసం పాఠశాలలు స్థాపించారనీ, సత్యశోధక్ సమాజ్ స్థాపించి కులరహిత సమాజం కోసం మహాత్మ జ్యోతిరావు పూలే పాటుపడ్డారని అన్నారు.వితంతువుల సంక్షేమం కోసం వితంతువులకు గృహాలను స్థాపించి, వారి పునర్వివాహాలను ప్రోత్సహించారనీ అన్నారు. అంటరానితనం నిర్మూలన కోసం అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన గొప్ప సంఘ సంస్కర్త ఆనీ అన్నారు.భారతదేశంలో కుల వ్యవస్థ వేల సంవత్సరాల నుండి కొనసాగుతూ ఇప్పటికి బలమైన శక్తిగా మనగలుగుతుందని, సామాజిక, ఆర్థిక, రాజకీయ మార్పుల కారణంగా కుల వ్యవస్థలోను అది నిర్వహించే పాత్రలోనూ అనేక మార్పులు వచ్చినప్పటికీ కుల వ్యవస్థ యొక్క అనీచివేత





దాని పాత్ర ప్రజలను ఇంకా చీల్చి ఉంచే దాని శక్తి బలంగానే కొనసాగుతుందన్నారు.మన రాజ్యాంగం స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, వంటి విలువలను బలంగా ప్రతిపాదించినప్పటికీ కులతత్వం కుల వ్యవస్థ ఇంకా బలంగా కొనసాగడం దురదృష్టకరమని అన్నారు.అనేకమంది సంఘసంస్కర్తలు పోరాడటం వలన, రాజ్యాంగం కల్పించిన హక్కుల వలన శూద్ర కులాల వారు సమాజంలో ఆత్మగౌరవంతో జీవించగలిగే స్థాయికి రాగలిగారని, కానీ నేటి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చి రిజర్వేషన్లు లేకుండా చేయడానికి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తుందని దానివలన రిజర్వేషన్లు అనుభవించే క్షుద్ర కులాల వారు రిజర్వేషన్లు లేక ఆర్థికంగా వెనుకబడిపోతారని, చేయడానికి పని లేక గత్యంతరం లేని పరిస్థితులలో వృత్తులు చేసేవారిగా బానిస వ్యవస్థలోకి నెట్టబడే పరిస్థితి వస్తుందని 90 శాతం గా ఉన్న శూద్రులు అందరూ ఏకమై మహాత్మ జ్యోతిరావు పూలే పోరాట స్ఫూర్తితో అస్పృశ్యత అంటరానితనానికి వ్యతిరేకంగా, బ్రాహ్మణత్వానికి వ్యతిరేకంగా, బిజెపి మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు జంపాల రమేష్, దార్న ప్రభాకర్, పెండ్యాల లక్ష్మణ్, ఇనుముల వనమాల లాసాని గోపాల్, నేరేళ్ల లక్ష్మి , జి నీరజ,కే పావని తదితరులు పాల్గొన్నారు.

## మీసేవ వాట్సాప్ ద్వారా ఇంటర్మీడియట్ ఫలితాలు మొబైల్‌లోనే పొందే సౌకర్యం

**వరంగల్ జిల్లా మీసేవ మేనేజర్ తిప్పని యుగేందర్ ప్రకటన**

**వరంగల్, ఏప్రిల్ 11 అక్షర సవాల్:** తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు దార్శనికతతో అందుబాటులోకి వచ్చిన తెలంగాణ మీసేవ వాట్సాప్ ప్లాట్‌ఫామ్ ద్వారా ఇంటర్మీడియట్ విద్యార్థులు తమ ఫలితాలను సులభంగా మొబైల్‌లోనే పొందవచ్చని వరంగల్ జిల్లా మీసేవ మేనేజర్ తిప్పని యుగేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 12 (నేడు) విడుదల కానున్న తెలంగాణ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ (టీజీబీ) ఫలితాలను విద్యార్థులు నేరుగా తమ వాట్సాప్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. దీనికోసం ఎలాంటి పోర్టల్ లాగిన్ లేదా సర్వీస్ సెంటర్ సందర్శన అవసరం లేదని స్పష్టం చేశారు. ప్రస్తుతం తెలంగాణ మీసేవ వాట్సాప్ ద్వారా 580కి పైగా విభిన్న సేవలు అందుబాటులో ఉన్నాయని, సమాచార సాంకేతిక విప్లవంలో ఇది ఒక ముఖ్యమైన ముందడుగుగా నిలుస్తోందని తెలిపారు. విద్యార్థులు 8096958096 నంబర్‌ను తమ కాంటాక్ట్స్‌లో "మీ సేవ తెలంగాణ" పేరుతో సేవ్ చేసుకోవాలని సూచించారు. అనంతరం వాట్సాప్ ఓపెన్ చేసి "హై" అని మెసేజ్ పంపాలి. మెనూలో "బి ఎగ్జామ్స్" ఎంపికపై క్లిక్ చేయాలి. అక్కడ రోల్ నంబర్, సంవత్సరం (1వ / 2వ సంవత్సరం), స్ట్రీమ్ (జనరల్ / వొకేషనల్) ఎంపిక చేసి సబ్మిట్ చేయగానే ఫలితాలు వెంటనే వాట్సాప్‌కు పంపబడతాయని ఆయన వివరించారు. గతంలో లక్షలాది మంది విద్యార్థులు ఇదే ప్లాట్‌ఫామ్ ద్వారా హాల్ టికెట్లు పొందారని, ఇప్పుడు ఫలితాలను కూడా అదే వేగంతో, ఉచితంగా పొందవచ్చని తిప్పని యుగేందర్ తెలిపారు. వరంగల్ జిల్లాలోని విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ డిజిటల్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## మహిళా సాధికారతకు చారిత్రాత్మక అడుగు

**కనుకుంట్ల భాగ్యలక్ష్మి హర్షం**



**వరంగల్ ప్రతినిధి,ఏప్రిల్ 11, అక్షర సవాల్ :** మహిళా సాధికారత దిశగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయాలను బీజేపీ నాయకురాలు కనుకుంట్ల భాగ్యలక్ష్మి రంజిత్ కుమార్ స్వాగతించారు. మహిళా బిల్లు (నారీ శక్తి వందన్ అధినియమ్) అమలుతో దేశ రాజకీయాల్లో మహిళలకు గణనీయమైన ప్రాధాన్యం లభిస్తుందని ఆమె పేర్కొన్నారు. పార్లమెంటులో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించడం చారిత్రాత్మక నిర్ణయమని, ఇది కోట్లాది మహిళల ఆశలు--ఆకాంక్షలకు ప్రతిరూపమని ఆమె అభిప్రాయపడ్డారు. ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల నిర్వహణను కూడా ఆమె శుభ పరిణామంగా పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో మహిళా సాధికారతకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని ఆమె ప్రశంసించారు. 2023లో నారీ శక్తి వందన్ అధినియమ్‌కు చట్టపరమైన ఆమోదం లభించడం దేశ రాజకీయ చరిత్రలో మైలురాయిగా నిలిచిందని ఆమె అన్నారు. మహిళలు శాస్త్రం, సాంకేతికం, పరిశ్రమలు, క్రీడలు, రక్షణ, సంగీతం, కళలు వంటి అన్ని రంగాల్లో దేశ అభివృద్ధికి విశేష సేవలు అందిస్తున్నారని ఆమె గుర్తుచేశారు. మహిళల అభివృద్ధే సమాజ సమగ్ర పురోగతికి దారితీస్తుందని స్పష్టం చేశారు. రాజకీయాలకు అతీతంగా అన్ని పక్షాలు జాతీయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఈ బిల్లుకు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కనుకుంట్ల భాగ్యలక్ష్మి పిలుపునిచ్చారు. ఈ చారిత్రాత్మక నిర్ణయం దేశంలో మహిళా శక్తిని మరింత బలోపేతం చేస్తుందని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు.

# ప్రజల ఆరోగ్య రక్షణకు ఔషధ నియంత్రణ కీలకం

**మత్తు ఔషధాల దుర్వినియోగంపై చైతన్య ర్యాలీ ప్రారంభించిన కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి**

**హనుమకొండ, ఏప్రిల్ 11, అక్షర సవాల్ :** ప్రజల ఆరోగ్య రక్షణకు ఔషధ నియంత్రణ కీలకమని కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా, శనివారం హనుమకొండ కలెక్టరేట్లోని ఐడీఓసీ సమావేశ మందిరంలో ఔషధ నియంత్రణ పరిపాలన శాఖ ఆధ్వర్యంలో ఔషధ నియంత్రణ అవగాహన దినోత్సవం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమాన్ని జిల్లా ఔషధ పరిశీలకుడు కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించగా, ముఖ్య అతిథిగా హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి హాజరయ్యారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. అప్పయ్య, ఈగల్ బృందం పరిశీలకుడు రవీందర్ పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల నుంచి కలెక్టరేట్ వరకు నిర్వహించిన అవగాహన ర్యాలీను కలెక్టర్ ప్రారంభించారు. ఈ ర్యాలీలో పెద్ద సంఖ్యలో ఔషధ విక్రేతలు, ఔషధ నిపుణులు పాల్గొని ప్రజల్లో ఔషధాల వినియోగంపై చైతన్యం కల్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మానవ శరీరం నిర్వీర్యం కాకుండా ఉండాలంటే మోతాదు ప్రకారం, డాక్టర్ సూచనల ప్రకారం మాత్రమే ఔషధాలు వాడాలని అన్నారు. సరైన డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా యాంటీ బయోటిక్స్ వాడకూడదని, దీనివల్ల యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స ఏర్పడి భవిష్యత్తులో





మందులు పనిచేయని స్థితి వస్తుందని నకిలీ మందుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. మందుల నాణ్యతను తనిఖీ చేయడానికి ప్యాకింగ్‌పై ఉన్న క్యూ ఆర్ కోడ్ లను స్కాన్ చేయాలని సూచించారు. ఏదైనా ఫిర్యాదులు ఉంటే టోల్ ఫ్రీ నంబర్: 1800-599-6969 కు సమాచారం ఇవ్వాలని కోరారు.గంజాయి, ఇతర మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్ప్రభావాలను వివరించారు. వీటి సరఫరా విక్రయాలపై సమాచారం ఉంటే 1908 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలన్నారు.అనంతరం కలెక్టరేట్లో నిర్వహించిన అవగాహన సదస్సులో వక్తలు మాట్లాడుతూ అలవాటు కలిగించే ఔషధాల దుర్వినియోగం,షెడ్యూల్ ఎచ్ మరియు ఎచ్ 1ఔషధాల నియంత్రణ, క్యూ ఆర్ కోడ్ ద్వారా ఔషధాల ధృవీకరణ, యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ **(AMR)** నివారణ, లైసెన్స్ ధృవీకరణ వంటి అంశాలపై వివరంగా అవగాహన కల్పించారు. తెలంగాణ ఈగల్ బృందం ప్రతినిధులు మత్తు పదార్థాల దుర్వినియోగం మరియు ఇతర దురాలవాట్లపై ప్రజలకు చైతన్యం కల్పించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో ఔషధాల సరైన వినియోగం, నిబంధనల పాటింపు మరియు ఆరోగ్య పరిరక్షణపై విస్తృత అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మెడికల్ అసోసియేషన్ సభ్యులు, మెడికల్ షాపు యజమానులు, ఫార్మసిస్ట్‌లు మరియు నర్సింగ్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలే కు నివాళి



**హనుమకొండ, ఏప్రిల్ 11,అక్షర సవాల్ :** మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా శనివారం ఆశోక జంక్షన్, మున్సిపాలిటీ కార్యాలయం వద్ద ఘనంగా జ్యోతి రావు పూలె విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు ఏ.ఐ.టి.యు.సి., టి.యం.ఆర్.పి.యస్. దళిత బహూజన జె.ఏ.సి., మున్సిపల్ యూనియన్స్ ఆధ్వర్యంలో రాజారపు భాస్కర్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. టి.ఎం.ఆర్.పి.యస్. అధ్యక్షులు బోట్ల బిక్షపతి మాదిగ, జె.ఏ.సి. గౌరవ అధ్యక్షులు ఏల్పుల ధర్మరాజు, ఏ.ఐ.టి.యు.సి. జిల్లా అధ్యక్షులు వేల్పుల సారంగపాణి యాదవ్ శ్రీబ మాట్లాడుతూ, మహాత్మ జ్యోతిరావు పూలే గారి జయంతి సందర్భంగా మున్సిపల్ కార్మికులకు స్ఫూర్తినిచ్చే విధంగా పూలే గారి సమాజ సేవను గుర్తు చేశారు. పూలే కుల వ్యవస్థను వ్యతిరేకించి, స్త్రీల విద్య, దళితులు-బహుజనులు, కార్మికులు, రైతులు, అణగారిన వర్గాల హక్కుల కోసం నిరంతరం కృషి చేశారు. వారు సత్యశోధక సమాజం స్థాపించి, సమానత్వం, సామాజిక న్యాయం, విద్య ద్వారా సమాజాన్ని మార్చాలని స్ఫూర్తి నిచ్చారు. ప్రస్తుతం మున్సిపల్ కార్మికులు, సఫాయి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, హక్కులు, మెరుగైన జీవన పరిస్థితుల కోసం పోరాడాలంటే పూలే గారి ఆదర్శాలు, సమాజ సేవా దృక్పథం నుంచి చైతన్యం పొందాలని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు బొట్ల రమేష్, దళిత బహుజన జేఏసీ అధ్యక్షులు వక్కల రాణాసాగర్, బొక్క ఏలియా, దామేర రాజు, ఏ. ఎల్ల స్వామి, డి. దామోదర్, ఐ.ఎన్.టి.యు.సి. నాయకులు సుధాకర్, చీకటి ప్రకాష్, లక్ష్మి, వెంకటమ్మ, రాణి, సుమలత, రజిత మరియు మున్సిపల్ జవాన్లు, సఫాయి కార్మికులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల విద్యా దీపం మహాత్మా జ్యోతిరావ్ పూలే

**సామాజిక విప్లవానికి ప్రతీకగా పూలే 200వ జయంతి నివాళులు**

**డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్**

**హనుమకొండ, ఏప్రిల్ 11 అక్షర సవాల్:** భారతదేశంలో అంటరానితనం, అసమానతలు, అవమానాలు, అంధవిశ్వాసాలకు వ్యతిరేకంగా జీవితాంతం పోరాడి, అణగారిన వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, బీసీ పిల్లలకు విద్యను అందించిన మహానుభావుడు మహాత్మా జ్యోతిరావ్ పూలే అని దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ కొనియాడారు. శనివారం డిబిఎఫ్ ఆధ్వర్యంలో హనుమకొండలోని కాకతీయ యూనివర్సిటీ ఎస్డీఎల్‌సీఈ వద్ద మహాత్మా జ్యోతిరావ్ పూలే, సావిత్రిబాయి పూలే దంపతుల విగ్రహాలకు పూలే 200వ జయంతి సందర్భంగా పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాన్ని సామాజిక పరివర్తన ప్రచారోద్యమంలో భాగంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చుంచు రాజేందర్ మాట్లాడుతూ, దేశంలో తొలిసారిగా మహిళలకు విద్యను అందించిన ఘనత పూలే దంపతులదేనని పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాల పిల్లల విద్య కోసం తన భార్య




సావిత్రిబాయి పూలేకు స్వయంగా విద్యను నేర్పిన గొప్ప మానవతావాది పూలే అని అన్నారు. అలాగే బాల్యవివాహాలు, కట్టు బానిసత్వం వంటి దురాచారాలకు వ్యతిరేకంగా పోరాడిన ప్రజా నేతగా పూలే చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని తెలిపారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్



పూలేను తన గురువుగా స్వీకరించి ఆయన మార్గంలో నడిచారని గుర్తుచేశారు. పూలే రచించిన గులాంగిరి వంటి రచనలు నేటి సమాజానికి కూడా ఎంతో అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కేయూ జాక్ చైర్మన్ డాక్టర్ మంద వీరస్వామి, డాక్టర్ గజ్జెల మల్లేశం, టీపీఆర్పీ రాష్ట్ర అధ్యక్షుడు సింగారపు ప్రేమ్ కుమార్, బీఆర్ఎస్ యూత్ నాయకులు జట్టి రాజేందర్, ప్రశాంత్, వెంకటస్వామి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## సమాజ సంస్కరణల దీప్తి జ్యోతిరావు పూలే లేకు ఘన నివాళులు

**నెక్కొండ, ఏప్రిల్ 11 అక్షర సవాల్:** వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణంలోని డా.బి.ఆర్.అంబేద్కర్ భవనంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ సామాజిక అసమానతలను తొలగించిన క్రాంతి రేఖగా,దీనజనుల జీవితాల్లో వెలుగు రేఖగా జ్యోతిరావు పూలే సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.సమానత్వం,విద్యా విస్తరణ,మహిళా సాధికారత కోసం ఆయన చేసిన పోరాటం నేటి తరానికి మార్గదర్శకమని తెలిపారు.వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు ఈదునూరి యాకయ్య,అంబేద్కర్ యువజన సంఘం జిల్లా



కార్యదర్శి,గౌరవ సలహాదారులు డాక్టర్ ఈదునూరి వెంకటేశ్వర్లు,కొంగర సూర్యరావు,మాజీ మండల అధ్యక్షుడు ఈదునూరి యాకూబ్,వార్డు సభ్యులు కందిక ఉమా వెంకటేశ్వర్లు,బొల్లెపల్లి శ్రావణ్ కుమార్,గారె శ్యాంప్రసాద్,కందిక రాజు,కానుకుర్తి శ్రీనివాస్,కొంకాల సతీష్,మార్త లావణ్య,అల్లి ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# ఆ పనుల్లో నేనెక్కడా అవినీతి చేయలేదు: సీతక్క

**ములుగు, ఏప్రిల్ 11 :** మేడారం సమ్మక్క- సారక్క అమ్మవార్ల గద్దెల పున: నిర్మాణ పనుల్లో ఎక్కడ అవినీతి జరగలేదని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. గద్దెల పున: నిర్మాణ పనుల్లో అవినీతి జరిగిందని అంటున్నారని.. ఆధారాలు ఉంటే చూపించాలని ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు. అవసరమైతే సీబీఐ విచారణ జరపాలని సూచించారు. ఈరోజు(శనివారం) ములుగులో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ పర్యటించారు. మహేశ్ గౌడ్‌కు గట్టమ్మ దేవాలయం వద్ద మంత్రి సీతక్క, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. గట్టమ్మ దేవాలయంలో మహేశ్ కుమార్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. గట్టమ్మ దేవాలయం నుంచి భారీ బైక్ ర్యాలీగా ములుగు పట్టణ కేంద్రానికి నాయకులు, కార్యకర్తలు బయలుదేరారు.

**నాపై తప్పుడు ప్రచారం చేశారు..**

ఈ సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడాన్ని బీఆర్ఎస్ నేతలు తట్టుకోలేకపోతున్నారని విమర్శించారు.



ఎన్నికల్లో తనను ఓడించేందుకు రూ.వందల కోట్లు ఖర్చుచేశారని, తనపై తప్పుడు ప్రచారం చేశారని ధ్వజమెత్తారు. ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు తనను ప్రలోభాలకు గురిచేశారని.. అయినా తాను వారికి లొంగలేదని చెప్పారు. అంగన్‌వాడీ టీచర్లకు ఇచ్చే ఫోన్లలో అవినీతి జరిగిందని... అవినీతి సీతక్క అంటున్నారని.. జాగ్రత్తగా మాట్లాడాలని హెచ్చరించారు. తానెక్కడా అవినీతి చేయలేదని స్పష్టం చేశారు. రూ.11,650లకు ఫోన్లు కొంటే.. రూ.14000వేలని ప్రచారం చేస్తున్నారని మంత్రి సీతక్క ఆగ్రహించారు.

# అధికారం ఎవరికీ శాశ్వతం కాదు..

- మొదటి పేజీ తరువాయి

పదవిని చూసుకొని అహంకారంతో ప్రవర్తిస్తున్నారన్నారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, ఆ విషయం మర్చిపోయి అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్న రేవంత్ రెడ్డికి ప్రజలు ఖచ్చితంగా బుద్ధి చెబుతారన్నారు. ఈరోజు మున్సిపల్ ఎన్నికల అనంతరం దాదాపు రెండు నెలల పాటు అన్ని రకాల అన్యాయాలు, అక్రమాలు చేసిన తర్వాత ఇబ్రహీంపట్నం మరియు క్యాతనపల్లి మున్సిపాలిటీల్లో బీఆర్ఎస్ గులాబీ జెండా ఎగిరిందన్న విషయాన్ని రేవంత్ రెడ్డి గుర్తుంచుకోవాలన్నారు. మెజారిటీ కౌన్సిలర్లు బీఆర్ఎస్ వాళ్లు గెలిచిన తర్వాత కూడా కాంగ్రెస్ పార్టీ అక్రమంగా చైర్మన్ పదవులను తీసుకునేందుకు అనేక దురాగతాలకు పాల్పడిందని, అయితే చివరికి న్యాయం గెలిచిందని కేటీఆర్ అన్నారు. ఈరోజు ఇబ్రహీంపట్నంలో బీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కేటీఆర్, తాజాగా మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన చైర్‌పర్సన్, కౌన్సిలర్లను, సర్పంచ్‌లను సన్మానించారు. కాంగ్రెస్ పార్టీ స్థానిక ఎమ్మెల్యే అరాచకాలను ఎదుర్కొని బలంగా నిలబడిన మంచిరెడ్డి కిషన్ రెడ్డి కుమారుడు, పార్టీ యువ నాయకుడు ప్రశాంత్ రెడ్డిని ప్రత్యేకంగా కేటీఆర్ అభినందించారు. మంచి నాయకత్వం, మొండితనం ఉన్న నాయకత్వం ఉంటే ఖచ్చితంగా ప్రజలు ఆదరిస్తారని ప్రశాంత్ ఈ ఎన్నికల్లో సాధించిన విజయం నిరూపించిందన్నారు. ఇక రేవంత్ రెడ్డి ఫార్మా సిటీ పేరుతో భూముల దందా చేస్తున్నారన్నారు. ఎన్నికలకు ముందు గత ప్రభుత్వం సేకరించిన 14,000 ఎకరాల ఫార్మా సిటీ భూములను తిరిగి రైతన్నలకు ఇస్తామని చెప్పి వారితో ఓట్లు



వేయించుకొని, ఇప్పుడు ఫోర్త్ సిటీ పేరుతో మోసం చేస్తున్నారని కేటీఆర్ అన్నారు. ఒకవైపు కోర్టులో ఫార్మా సిటీ ఉందని చెబుతూ, బయటకు వచ్చి అవే భూముల్లో ఫోర్త్ సిటీ కడతామని కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతుందన్నారు. ఆనాడు ఫార్మా సిటీ భూముల్లో అప్పటి సిఎల్పీ నాయకుడిగా ఉన్న భట్టి విక్రమార్క, మంత్రి సీతక్క, కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహా మిగిలిన మేధావులు పాదయాత్ర చేసి, “మాకు ఓటు వేస్తే మీ భూములు మీకు తిరిగి అప్పజెపుతాం” అని హామీ ఇచ్చారని, రెండున్నర సంవత్సరాల తర్వాత మరో 16,000 ఎకరాల అదనపు భూమిని రైతుల నుంచి గుంజుకొని ఫోర్త్ సిటీని, భారత్ ఫ్యూచర్ సిటీని కడతానని నాటకాలు ఆడుతున్నారన్నారు. కేవలం తన అనుచరులకు, తన కుటుంబ సభ్యులు సోదరులకి భూములు కట్టబెట్టడం కోసమే ఈ ఫ్యూచర్ సిటీ డ్రామాను రేవంత్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ తెరలేపిందన్నారు. ఉన్న సిటీనే పట్టించుకునే తెలివి రేవంత్ రెడ్డికి లేదు. ఉన్న సిటీలో దోమలు కుట్టి జనం చనిపోతుంటే పట్టించుకునే పరిస్థితి లేదు, అలాంటిది ఫ్యూచర్ సిటీ కడతానని రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారన్నారు. ఫ్యూచరే లేని నాయకుడు మళ్లీ ఫ్యూచర్ సిటీ కడతా అంటే ప్రజలు నవ్వుతున్నారన్నారు. గత ప్రభుత్వం కోహెడలో 178 ఎకరాల భారీ విస్తీర్ణంలో అతిపెద్ద పండ్ల మార్కెట్ కడతామని అంటే, వాటిని మళ్ళీ ఇప్పుడు రాచకొండ గుట్టలకో, రామోజీ ఫిలిం సిటీ అవతలకో పోవాలని చెప్పి ప్రభుత్వం చెబుతుందన్నారు. ఈ 178 ఎకరాలను అమ్ముకునేందుకు రేవంత్ రెడ్డి ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఒకప్పుడు నిషేధిత భూముల జాబితాను తగ్గించి భూమి సమస్యలను పరిష్కరిస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ, అధికారంలోకి వచ్చిన తర్వాత 16 లక్షలు ఉన్న నిషేధిత భూముల సంఖ్యను కోటి ఎకరాలకు పెంచి, అందరినీ బ్లాక్ మెయిల్ చేస్తూ భూముల దందా చేస్తోందని విమర్శించారు. ఈ నిషేధిత జాబితాను అడ్డు పెట్టుకొని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ పెద్దలు కలెక్టర్లకు ఫోన్లు చేసి ప్రజలను ఇబ్బందులు పెడుతూ భూముల దందా సెటిల్‌మెంట్లకు పాల్పడుతున్నారన్నారు. అధికారులు కాంగ్రెస్ పార్టీ ప్రలోభాలకు లొంగి అక్రమాలకు పాల్పడితే ఎవరినీ వదిలిపెట్టే ప్రసక్తి లేదని, రానున్న గవర్నమెంట్లో వారందరినీ గుర్తుంచుకొని మరీ తగిన విధంగా శిక్షిస్తామన్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజల కోసం పని చేయాలని కేటీఆర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ క్యామ మల్లేష్ తదితర సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం రిపేర్లు... సవాలే..

- మొదటి పేజీ తరువాయి

కాళేశ్వరం నీళ్లు అందక లక్షల ఎకరాల సాగు అనిశ్చితిలో పడిన నేపథ్యంలో కాళేశ్వరం ప్రాజెక్టు భవిష్యత్ కీలకంగా మారింది. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించుకున్న గడువులోగా, వరదలు రాకముందే ఈ మరమ్మతుల పూర్తైతేనే రైతులకు ఊరట, లేకపోతే వ్యవసాయ రంగానికి మరో పెద్దదెబ్బ తప్పదనే భావన మరింత బలపడుతోంది. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై సీఎం రేవంత్‌రెడ్డి తాజా సమీక్ష, పనులు వేగవంతం చేయాలన్న కఠిన ఆదేశాలతో రైతుల్లో మళ్లీ ఆశ లు చిగురిస్తున్నా యి. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో లక్షల ఎకరాల సాగు పూర్తిగా ఈ ప్రాజెక్ట్‌పై ఆధారపడటంతో, మరమ్మతులు త్వరగా పూర్తై నీటి సరఫరా పునరుద్ధరించే నమ్మకం రైతాంగంలో కొంత ఊరటనిస్తోంది. గతంలో ఈ ప్రాజెక్ట్ ద్వారా సాగునీరు అందిన సమయంలో పంటల దిగుబడులు పెరిగిన అనుభవం రైతులకు ఉన్నందున ఈసారి కూడా అదే పరిస్థితి తిరిగి వస్తుందన్న ఆశ స్పష్టంగా కనిపిస్తోంది. అయితే ఈ ఆశలతోపాటు ఆందోళ నకర పరిస్థితులు కూడా కనిపిస్తున్నాయి. గతం లో మేడిగడ్డ వంటి కీలక భాగాల్లో తలెత్తిన సాం కేతిక లోపాలు, మరమ్మతుల్లో జరిగిన ఆలస్యం రైతుల విశ్వాసాన్ని దెబ్బతీశాయి. ఇప్పటికీ పూర్తిస్థాయి పునరుద్ధరణపై స్పష్టత లేకపోవడం, ప నుల పురోగతిపై అధికారికంగా వెల్లడయ్యే వివరాలు పరిమితంగా ఉండటం రైతుల్లో అనుమా నాలను పెంచుతోంది. ఈసారి నిజంగా గడువులో పూర్తవుతాయా? అనే ప్రశ్న గ్రామాల్లో చర్చనీయాంశంగా మారింది. కాళేశ్వరం ప్రాజెక్ట్ పునరుద్ధరణలో నిర్మాణ సంస్థల స్పందన అత్యంత కీలకంగా మారింది. భారీస్థాయిలో సాంకేతిక మరమ్మతులు,




నిర్మాణపరమైన పనులు అవసరమవుతున్న నేపథ్యం లో సంస్థలు ముందుకు వస్తాయా అన్నది ఇప్పుడు పెద్ద ప్రశ్నగా నిలిచింది. గతంలో ఎదురైన సాంకేతిక సమస్యలు, ప్రాజెక్ట్‌పై ఏర్పడిన ప్రతిష్ఠాత్మక ఒత్తిడి, ఆర్థిక లావాదేవీల అనిశ్చితి కలిసి కాంట్రాక్టర్లలో అభద్రతాభావం నెలకొంది. ముఖ్యంగా మేడిగడ్డ వంటి కీలక నిర్మాణాల్లో లోపాలు బయటపడిన తర్వాత, మరమ్మతులు సాధారణ పనులు కాకుండా అత్యంత క్లిష్టమైన ఇంజినీరింగ్ సవాళ్లుగా మారాయి. ఇలాంటి పనులకు నైపుణ్యం ఉన్న సంస్థలు మాత్రమే ముందుకు రావాల్సి ఉండగా, వాటి సంఖ్య పరిమితంగా ఉండటం కూడా ఒక సమస్యగా మారింది. ఇక చెల్లింపుల విషయంలో అస్పష్టత, గ్యారంటీలు, అదనపు ఖర్చుల భారం ఎవరు భరిస్తారు? అన్న అంశాలు కూడా కీలకంగా మారాయి. ప్రభుత్వం ప్రత్యేక ప్యాకేజీలు, ప్రోత్సాహకాలు ప్రకటిస్తేనే సంస్థలు ముందుకు వచ్చే అవ కాశం ఉందని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి. లేకపోతే టెండర్ ప్రక్రియ ఆలస్యం కావడం, పనులు ప్రారంభం కావడంలో జాప్యం ఏర్పడే ప్రమాదం ఉంది. దీంతో కాళేశ్వరం పునరుద్ధరణలో సాంకేతిక అంశాలకంటే నిర్మాణ సంస్థల భాగస్వామ్యం ఇప్పుడు అత్యంత కీలకంగా మారింది. పనుల ప్రణాళిక, టెండర్లు, నిర్మాణ సంస్థల ఎంపిక, యంత్రాంగం సమీకరణ వంటి ప్రతి దశలో ఆలస్యం జరిగే అవకాశాలు ఉండటంతో గడువు మరింత కఠినంగా మారుతోంది. ముఖ్యంగా భారీస్థాయి నిర్మాణాల మరమ్మతులకు సాధారణంగా ఎక్కువ సమయం అవసరం ఉండగా, ఇప్పుడు మాత్రం కొద్ది నెలల్లోనే పూర్తి చేయాల్సిన ఒత్తిడి ఏర్పడింది. ఇక ముందస్తు వర్షాలు లేదా అనుకోని వరదలు వస్తే పనులకు అంతరాయం కలిగే ప్రమాదం ఉంది. మరోవైపు అధికారులు రోజువారీ మానిటరింగ్, ప్రత్యేక బృందాల ఏర్పాటు, నిపుణుల పర్యవేక్షణ వంటి చర్యలు గడువుపై ప్రభావం చూపనున్నాయి. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో నెలకొన్న అనిశ్చిత పరిస్థితుల కారణంగా సుమారు 8 లక్షల ఎకరాల సాగుభూమి భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారింది. ఈ ప్రాజెక్ట్‌పై ఆధారపడిన ఉత్తర తెలంగాణ జిల్లాల్లో పంటల సాగు పెద్దఎత్తున ప్రభావితమవుతోంది. నీటి సరఫరా నిలిచిపోవ డంతో రైతులు ఏ పంట వేయాలన్న దానిపై స్పష్టత లేక గందరగోళంలో పడుతున్నారు. ఇప్పటికే రాబోయే సాగు సీజన్ దృష్ట్యా రైతులు ప్రణాళికలు సి ద్ధం చేసుకోవాల్సిన సమయంలో, నీటి లభ్యతపై స్పష్టత లేకపోవడం పరిస్థితిని మరింత క్లిష్టంగా మార్చింది. కొందరు రైతులు తక్కువ నీటితో పెరిగే పంటల వైపు మళ్లుతుండగా, మరికొందరు పూర్తి గా సాగును వాయిదా వేసే పరిస్థితి కనిపిస్తోంది. ఇది గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై ప్రత్యక్ష ప్రభావం చూపే అవకాశం ఉంది.

# మే 11 నుంచి జనాభా గణన...

- మొదటి పేజీ తరువాయి

సంగ్రహించడానికి ఎన్యూమరేటర్లు ఉంటారు” అని భారతి హోలికేరి తెలిపారు. డిజిటల్ విధానంలో సేకరించబోయే డేటా అత్యంత సురక్షింతగా ఉండనుంది. డేటా అప్లోడ్ అయిన వెంటనే.... అది ఎన్యూమరేటర్ల పరికరాల నుంచి సెంట్రల్ సర్వర్లలోకి వెళ్లిపోతుంది. ఎలాంటి అనుమానాలకు అవకాశం ఉండదని భారతి హోలికేరి స్పష్టం చేశారు. జనాభా గణనలో భాగంగా నిర్వహించబోయే కులగణనపై కూడా భారతి హోలికేరీ స్పందించారు. మొదటి దశలో ఇంటి పెద్ద (ఎస్సీ, ఎస్టీ, ఇతరులు) పేరు, కులం సేకరిస్తామన్నారు. రెండవ దశలో ఇతర సభ్యుల కుల వివరాలను సేకరిస్తామని తెలిపారు. జనాభా లెక్కల సమయంలో అడగాల్సిన ప్రశ్నల సంఖ్యపై ఆమె మాట్లాడుతూ.... మొదటి దశ షెడ్యూల్ ను కేంద్రం ఇప్పటికే నోటిఫై చేసిందని గుర్తు చేశారు. దేశవ్యాప్తంగా ఏకరీతిగా ఉన్న 33 ప్రశ్నలు అడుగుతామని



ఆమె చెప్పారు. ఏప్రిల్ 16 నుంచి మే 10 వరకు తెలంగాణ ప్రజలకు సెల్ఫ్ ఎన్యూమరేషన్ పోర్టల్ అందుబాటులో ఉంటుంది. పోర్టల్ చాలా యూజర్ ఫ్రెండ్లీ డిజిటల్ టూల్. ఇంటి సందర్శన సమయంలో పోర్టల్ లో పూర్తి చేసిన డేటాను ఎన్యూమరేటర్ లు ధృవీకరిస్తారు. పౌరుల కోసం హెల్ప్ లైన్ అందుబాటులోకి వస్తుంది. మొదటి దశ జనాభా గణన 2026 మే 11న ప్రారంభమై జూన్ 9 వరకు కొనసాగుతుంది. రెండో దశ 2027 ఫిబ్రవరిలో జరుగుతుంది. ప్రజలు తమకు తాముగా నిర్ణీత పోర్టల్‌లో కుటుంబ వివరాలను నమోదు చేసుకోవడాన్ని సెల్ఫ్ ఎన్యూమరేషన్ అంటారు. ఇది ఏప్రిల్ 16 నుంచి మే 10 వరకు అందుబాటులో ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం మొత్తం 33 రకాల ప్రశ్నలను ఎన్యూమరేటర్లు అడుగుతారు. ఇవి దేశవ్యాప్తంగా అందరికీ ఒకేలా ఉంటాయి. అవును. మొదటి దశలో ఇంటి పెద్ద కుల వివరాలను, రెండో దశలో కుటుంబ సభ్యులందరి కుల వివరాలను సేకరిస్తారు.

# టూరిస్ట్ స్పాట్ గా కర్రెగుట్ట..

- మొదటి పేజీ తరువాయి



లేదన్నారు. అపారమైన అటవీ సంపదతో, సుందరమైన సహజ సౌందర్యానికి ప్రసిద్ధి చెందిన కర్రెగుట్టల ప్రాంతాన్ని ప్రముఖ పర్యాటక కేంద్రంగా మార్చేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. పర్యటించే పర్యాటకులకు పూర్తి భద్రత కల్పించే లక్ష్యంతో పామునూరు ప్రత్యేక పోలీస్ అవుట్‌పోస్ట్ నిర్మాణానికి శంకుస్థాపన కూడా జరిగింది. పామునూరు ఆపరేటింగ్ బేస్ సమీపంలో ఇంటర్ ఏజెన్సీ కో-ఆర్డినేషన్ సెంటర్, పోలీస్ ఔట్ పోస్ట్ నిర్మాణానికి పోలీసు అధికారులతో కలిసి డీజీపీ శంకుస్థాపన చేశారు. మురుమూరు నుంచి పామునూరుకు, అక్కడి నుంచి తడపల అనే ప్రాంతానికి 13 కిలోమీటర్ల రహదారి నిర్మాణం కూడా జరుగుతోంది. కర్రెగుట్టల ప్రాంతంలో మావోయిస్టుల ప్రభావం ఇప్పుడు లేదని డీజీపీ పేర్కొన్నారు. ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం ఎల్లప్పుడూ ఆదివాసీ సమాజానికి అండగా నిలుస్తూ, వారి సామాజిక, ఆర్థిక ఉన్నతికి కృషి చేస్తాయని తెలిపారు. కర్రెగుట్టలు ప్రాంతం వంటి కొండ ప్రాంతాలలో వ్యూహాత్మక స్థావరాన్ని ఏర్పాటు చేసుకోవడానికి, అలాగే ఆ ప్రాంతం మావోయిస్టు కార్యకలాపాల రహితంగా ఉండేలా చూసుకోవడానికి రాష్ట్ర పోలీసు, సీఆర్పీఎఫ్ బలగాల మధ్య నిరంతర సమన్వయం అత్యవసరం అని డీజీపీ శివధర్ రెడ్డి నొక్కి చెప్పారు. అంతేకాదు పామునూరు గుట్టల మీద నివసిస్తున్న ఏడు ఆదివాసీ కుటుంబాలకు బియ్యం, నిత్యావసర వస్తువులతోపాటుగా రవాణా కోసం ఆటోలను, బైకులను కూడా పోలీస్ శాఖ పంపిణీ చేసింది. ఇక వారికి పట్టణాలకు, గ్రామానికి మధ్య కనెక్టివిటీ పెరుగుతుంది. ఇక మట్నత్తానికి తెలంగాణలో నక్సలిజం లేదని డీజీపీ శివధర్ రెడ్డి ప్రకటించారు. కర్రెగుట్టలు ప్రాంతాన్ని టూరిజం కేంద్రంగా మార్చేందుకు ప్రభుత్వం కూడా ఆలోచనలు చేస్తోంది. ఏదైనా ఏజెన్సీకి టూరిజం స్పాట్‌గా అభివృద్ధి చేయాలని బాధ్యతలు అప్పగించే అవకాశం ఉంది. నైట్ స్టేలు, హోటళ్లులాంటివి కూడా రావొచ్చు. ఆంధ్రప్రదేశ్‌లోని మారేడుమిల్లి తరహాలో టూరిజం స్పాట్‌గా చేయాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# పొంగులేటి ఉక్కిరిబిక్కిరి...

- మొదటి పేజీ తరువాయి



సాగిస్తున్నారని, కొండగల్ లిఫ్ట్ ఇరిగేషన్ కాంట్రాక్టుల్లో అక్రమాలు జరిగాయని కేటీఆర్ విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ ఆరోపణలు కేవలం ఒక మంత్రికి పరిమితం కాకుండా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కూడా ఈ వివాదాల్లోకి లాగుతూ బీఆర్ఎస్ మైలేజ్ పొందుతోంది. బీఆర్ఎస్ చేస్తున్న నిర్దిష్టమైన ఆరోపణలకు కాంగ్రెస్ మంత్రులు ఇస్తున్న సమాధానాలు చాలా బలహీనంగా ఉన్నాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రెస్ కాన్ఫరెన్స్‌లో మంత్రి పొంగులేటి , ఇతర మంత్రులు ఈ ఆరోపణలను నిరాధారమైనవి అని కొట్టిపారేసినప్పటికీ, ప్రజల్లోకి బలమైన సంకేతం పంపడంలో విఫలమయ్యారన్న అంచనాలు వస్తున్నాయి. గత 10 ఏళ్లలో బీఆర్ఎస్ చేసిన అవినీతిని కప్పిపుచ్చుకోవడానికే ఈ ఆరోపణలు చేస్తున్నారు అనే ఒకే మాటను వారు పదే పదే చెబుతున్నారు. దీనివల్ల ప్రస్తుత ఆరోపణలపై స్పష్టత ఇవ్వడం కంటే, పాత విషయాలను తోడటంపైనే వారు ఎక్కువ సమయం కేటాయిస్తున్నారు. బీఆర్ఎస్ నాయకత్వం ఒక టీమ్‌గా విరుచుకుపడుతుంటే, కాంగ్రెస్ వైపు నుండి కేవలం పొంగులేటి మాత్రమే సమాధానం చెప్పాల్సిన పరిస్థితి కనిపిస్తోంది. ఇతర కీలక మంత్రులు ఈ వివాదాల జోలికి వెళ్లకపోవడం లేదా అరకొరగా స్పందించడం వల్ల ప్రభుత్వం డిఫెన్స్ లో పడిపోయిందనే భావన కలుగుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇతర రాష్ట్రాల్లో ఎన్నికల ప్రచారంలో ఉండటం, ఇక్కడ మంత్రుల మధ్య సరైన సమన్వయం లేకపోవడంతో బీఆర్ఎస్ చేస్తున్న విమర్శలు ప్రజల మెదళ్లలోకి బలంగా వెళ్తున్నాయి. మైనింగ్ ఆదాయంపై బీఆర్ఎస్ లేవనెత్తిన సాంకేతిక అంశాలకు ప్రభుత్వం నుండి పక్కాగా సమాధానం రావడం లేదు. ఇసుక ధరలు పెరిగాయని, ఆదాయం ఎందుకు తగ్గింది? అనే ప్రశ్నలకు మంత్రులు సమాధానం చెప్పలేక, దానిని చిన్న విషయం గా కొట్టిపారేయడం విమర్శలకు తావిస్తోంది. సీఐడీ విచారణకు ఆదేశించామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, సిట్టింగ్ మినిస్టర్‌పై సీఐడీ విచారణ ఎలా నిష్పక్షపాతంగా జరుగుతుంది అనే ప్రతిపక్షాల ప్రశ్నకు మంత్రుల దగ్గర గట్టి సమాధానం లేదు. రాజకీయంగా బీఆర్ఎస్ ఇప్పుడు అటాకింగ్ మోడ్‌లో ఉంది. కాంగ్రెస్ మంత్రులు కేవలం ఆరోపణలు నిరూపించండి.. నేను రాజీనామా చేస్తా వంటి పాత డైలాగులతో కాకుండా, డేటా, డాక్యుమెంట్లతో కూడిన కౌంటర్ ఇవ్వాల్సిన అవసరం ఉందని భావిస్తున్నారు. లేకపోతే, ఈ అవినీతి ముద్ర ప్రభుత్వ ఇమేజ్‌ను దెబ్బతీసే అవకాశం ఉంది. ముఖ్యంగా పాలనలో పారదర్శకత ఉందని చెప్పుకుంటున్న కాంగ్రెస్, ఇలాంటి ఆరోపణల సమయంలో మరింత వేగంగా ,బలంగా స్పందించకపోతే ప్రజల్లో అనుమానాలు పెరిగే ప్రమాదం ఉందని అనుకోవచ్చు.

## జీవన్ రెడ్డి రాకతో కారు గేరు మారేనా?

**హైదరాబాద్:** గ్రాండ్ ఓల్డ్ పార్టీ కాంగ్రెస్ తో తన నలభై ఏళ్ల బంధాన్ని తెంచుకుని మరీ బీఆర్ఎస్ గూటికి చేరువవుతున్నారు. తెలంగాణ సీనియర్ రాజకీయ నేత, మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి. అందులో భాగంగా శుక్రవారం ఆయన బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖరరావుతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డికి ఘన స్వాగతం లభించింది. ఈ దృశ్యాలను చూసిన వారంతా..జీవన్ రెడ్డి రాకతో బీఆర్ఎస్ దశ మారుతుందా? అన్న దిశగా విశ్లేషిస్తున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా, ప్రస్తుతం కొత్త జిల్లా కేంద్రంగా కొనసాగుతున్న జగిత్యాల నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న జీవన్ రెడ్డి పేరుకుసీనియర్ మోస్ట్ నేత కిందే లెక్క. కాంగ్రెస్ పార్టీ ఆయనకు ఏకంగా 14 బీఫారాలను అందించింది. అయితే ఆయన 14 సార్లు విజయం సాధించలేదు. కేవలం ఆరు సార్లు మాత్రమే గెలిచారు. మిగిలిన పర్యాయాల్లో ఆయన ఓటమి పాలయ్యారు. 2023 ఎన్నికల్లోనూ ఆయన కొత్తగా వచ్చిన సంజయ్ కుమార్ చేతిలో ఓడిపోయారు. నాడు జీవన్ రెడ్డి కాంగ్రెస్ టికెట్ పై పోటీ చేయగా,బీఆర్ఎస్ తరపున పోటీ చేసిన సంజయ్ చేతిలో ఓడిపోయారు. అంటే,మొన్నటి ఎన్నికల్లో విజయం సాధించిన సంజయ్ కుమార్ ను కాంగ్రెస్ పార్టీ అక్కున చేర్చుకుంటే..ఓడిన జీవన్ రెడ్డికి బీఆర్ఎస్ ఆశ్రయంగా మారుతోంది. ఇక జీవన్ రెడ్డి బలగం విషయానికి వస్తే తన నియోజకవర్గంలో తనను తాను గెలిపించుకునే పరిస్థితి లేని జీవన్ రెడ్డి రాకతో బీఆర్ఎస్ ఏం లబ్ధి పొందుతుందని చాలా మంది విశ్లేషిస్తున్నారు. అంతేకాకుండా కావడానికి సీనియర్ నేతే అయినా జీవన్ రెడ్డి ఇప్పటి కొత్త తరం నేతలతో పోటీ పడే సత్తా లేదన్న రీతిలోనూ ఆసక్తికర విశ్లేషణలు సాగుతున్నాయి. దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో జీవన్ రెడ్డికి అత్యధిక ప్రాధాన్యం దక్కింది. వైఎస్ కు ఉన్న అత్యంత సన్నిహితుల జాబితాలో జీవన్ రెడ్డి కూడా ఒకరని చెప్పాలి. అప్పటిదాకా ఉమ్మడి ఏపీ మొత్తానికి కూడా పెద్దగా తెలియని జీవన్ రెడ్డి, వైఎస్ పుణ్యమా అని రాష్ట్రస్థాయి నేతగా ఎదిగారు. వైఎస్ కేబినెట్ లో సత్తా కలిగిన మంత్రిగా పేరు సంపాదించుకున్నారు. ఇక తన నియోజకవర్గ ప్రజల సమస్యల కోసం పోరాటంలో ఎంతదాకా అయినా వెళ్లే జీవన్ రెడ్డి వైఖరి అందరినీ ఆకట్టుకుందనే చెప్పాలి. వెరసి జీవన్ రెడ్డి క్లీన్ ఇమేజీ బీఆర్ఎస్ కు ఓ మోస్తరుగా ఉపయోగపడవచ్చన్న విశ్లేషణలు సాగుతున్నాయి.






# బాదం పప్పులు.. ఇలా తిన్నారంటే బంపర్ బెనిఫిట్స్?

మనం సాధారణంగా బాదం పప్పులను నానబెట్టి తింటాము. బాదం పప్పులు మేధస్సును పెంచుతాయని మనందరికీ తెలుసు. అయితే, వీటిని తినే పద్ధతిలో చిన్న మార్పు చేయడం వల్ల రెట్టింపు ప్రయోజనాలను పొందవచ్చు. అందుకే మీరు ఎప్పుడైనా ఉడకబెట్టిన లేదా బ్లాంచ్ చేసిన బాదం పప్పులు తిన్నారా..? దీని వల్ల కలిగే ప్రయోజనాలు, వాటిని తయారు చేసే విధానం గురించి ఇక్కడ ఆసక్తికరమైన విషయాలు ఉన్నాయి. బాదంను పొట్టు తీసి తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఇక్కడ ఉన్నాయి. బ్లాంచ్డ్ బాదం అంటే ఏమిటి?: బాదం పప్పులను కొద్దిసేపు వేడి నీటిలో ఉడకబెట్టి, వాటి పొట్టును తొలగించడాన్నే బ్లాంచింగ్ అంటారు. ఈ పద్ధతి వల్ల బాదం పప్పులు మెత్తగా మారి, తినడానికి రుచిగా ఉంటాయి. బాదం పప్పులను ఉడకబెట్టడం వల్ల వాటిపై ఉండే పొట్టు సులభంగా విడిపోతుంది. ఈ పొట్టులో ఉండే టానిన్ అనే పదార్థం శరీరానికి పోషకాలు అందకుండా అడ్డుకుంటుంది. కాబట్టి బ్లాంచ్ చేసిన బాదం తినడం వల్ల శరీరానికి పూర్తిస్థాయిలో విటమిన్లు, ప్రోటీన్లు అందుతాయి. మెరుగైన జీర్ణక్రియ: బాదం పొట్టులో ఉండే టానిన్లు జీర్ణక్రియకు ఆటంకం కలిగిస్తాయి. ఉడకబెట్టిన బాదం పొట్టు లేకుండా ఉండటం వల్ల కడుపులో ఎటువంటి అసౌకర్యం కలగకుండా త్వరగా జీర్ణమవుతాయి. చిన్నపిల్లలు, వృద్ధులకు ఇది ఉత్తమమైన పద్ధతి. ఉడకబెట్టిన బాదం పప్పులు జీర్ణం కావడానికి చాలా సులభంగా ఉంటాయి, ముఖ్యంగా జీర్ణక్రియ సమస్యలు ఉన్నవారికి ఇది ఎంతో మేలు చేస్తుంది. పోషకాల శోషణ: పొట్టు తీసిన బాదం తినడం వల్ల అందులోని విటమిన్ ఇ, మెగ్నీషియం, ఆరోగ్యకరమైన కొవ్వులను శరీరం త్వరగా గ్రహిస్తుంది. ఇది గుండె ఆరోగ్యానికి, రక్తపోటు నియంత్రణకు సహాయపడుతుంది. ఉడకబెట్టిన బాదంలోని యాంటీ ఆక్సిడెంట్స్ గుణాలు పెరుగుతాయని, ఇది చర్మం, జుట్టు ఆరోగ్యానికి కూడా ఎంతో తోడ్పడుతుందని నిపుణులు చెబుతున్నారు. వంటల్లో వినియోగం: బ్లాంచ్ చేసిన బాదంను మిక్సీ పట్టి బాదం పాలు లేదా స్వీట్లలో వాడటం వల్ల వంటకానికి మంచి రంగు, క్రీమీ టెక్స్చర్ వస్తుంది. నానబెట్టిన బాదం కంటే ఉడకబెట్టిన బాదం తింటే బాదంలోని అసలైన శక్తి శరీరానికి అందుతుందని నిపుణులు సూచిస్తున్నారు. మీరు బరువు తగ్గాలనుకున్నా లేదా మెదడు చురుగ్గా ఉండాలన్నా, ఈ పద్ధతిని ప్రయత్నించి చూడండి. తయారు చేసే విధానం: ఒక పాత్రలో నీటిని బాగా మరిగించండి. అందులో బాదం పప్పులను వేసి సరిగ్గా 60 నుండి 90 సెకన్ల పాటు ఉంచండి. వెంటనే వాటిని వడకట్టి, ఐస్ వాటర్ లేదా చల్లటి నీటిలో వేయండి. ఇప్పుడు మీ వేళ్లతో నొక్కితే పొట్టు సులభంగా వచ్చేస్తుంది.

# అల్జీమర్స్ ముప్పు ఆడవారికే ఎందుకు ఎక్కువ?



వయసు పైబడిన వారిలో కనిపించే అతిపెద్ద ఆరోగ్య సమస్య అల్జీమర్స్ అయితే, ఈ వ్యాధి పురుషుల కంటే మహిళల్లోనే ఎక్కువగా కనిపిస్తుండటం ఇప్పుడు ఆందోళన కలిగిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అల్జీమర్స్ బాధితుల్లో మూడింట రెండు వంతులు మహిళలే ఉండటం గమనార్హం. అసలు దీనికి కారణాలు ఏంటి? సైన్స్ ఏం చెబుతోంది? మహిళల్లో హార్మోన్ల మార్పులు అల్జీమర్స్ ముప్పును పెంచుతాయి. ముఖ్యంగా మెనోపాజ్ సమయంలో ఈస్ట్రోజెన్ హార్మోన్ స్థాయిలు పడిపోతాయి. మెదడు కణాలను రక్షించడంలో ఈస్ట్రోజెన్ కీలక పాత్ర పోషిస్తుంది. ఈ హార్మోన్ తగ్గడం వల్ల మెదడులో మార్పులు సంభవించి మతిమరుపుకు దారితీసే అవకాశం ఉంది. కొన్ని ప్రత్యేకమైన జన్యువులు మహిళలపైనే ఎక్కువ ప్రభావం చూపుతాయి. ముఖ్యంగా ంఖూఇ-4 అనే జన్యువు ఉన్న మహిళల్లో, అదే జన్యువు ఉన్న పురుషుల కంటే అల్జీమర్స్ వచ్చే రిస్క్ చాలా ఎక్కువగా ఉన్నట్లు పరిశోధనల్లో తేలింది. సాధారణంగా పురుషుల కంటే మహిళలు ఎక్కువ కాలం జీవిస్తారు. అల్జీమర్స్ అనేది వయసుతో పాటు పెరిగే వ్యాధి. మహిళలు ఎక్కువ కాలం జీవించడం వల్ల వృద్ధాప్యంలో ఈ వ్యాధి బారిన పడే అవకాశాలు కూడా సహజంగానే పెరుగుతున్నాయి. మహిళల మెదడులో గ్లూకోజ్ వినియోగం, శక్తి ఉత్పత్తి ప్రక్రియలు పురుషుల కంటే భిన్నంగా ఉంటాయి. మెనోపాజ్ దశలో మెదడుకు అందే శక్తి తగ్గడం వల్ల అమిలాయిడ్ ప్లాక్స్ వంటి వ్యర్థాలు మెదడులో పేరుకుపోయి జ్ఞాపకశక్తిని దెబ్బతీస్తాయి. అల్జీమర్స్ నుంచి తప్పించుకోవడానికి లేదా దాని తీవ్రతను తగ్గించడానికి నిపుణులు కొన్ని సూచనలు చేస్తున్నారు.దీనికోసం సరైన ఆహారం అవసరమని అంటున్నారు.మెదడు పనితీరును మెరుగుపరిచే ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్, ఆకుకూరలు తీసుకోవాలి.శారీరక శ్రమ మెదడుకు రక్త ప్రసరణను పెంచుతుంది.సుడోకు, పజిల్స్ పూర్తి చేయడం, కొత్త విషయాలు నేర్చుకోవడం ద్వారా మెదడును యాక్టివ్‌గా ఉంచాలి.డాక్టర్ల సలహాతో మెనోపాజ్ సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. అల్జీమర్స్ అనేది కేవలం వృద్ధాప్య సమస్య మాత్రమే కాదు, మహిళల విషయంలో ఇది హార్మోన్లు మరియు జన్యువుల కలయిక. అందుకే మహిళలు 40 ఏళ్ల నుంచే తమ మెదడు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించడం అవసరం.

# టీ ఇలా తాగుతున్నారా?



చాలామందికి ఉదయం నిద్రలేవగానే వేడివేడి టీ కప్పుతో రోజును ప్రారంభించడం ఒక అలవాటు. ఆ ఛాయ్ పడకపోతే ప్రాణం లేవదని, బుర్ర పనిచేయదని అంటుంటారు. అయితే, పరగడుపున టీ తాగడం వల్ల మీ శరీరంలో కొన్ని ప్రతికూల శారీరక మార్పులు సంభవిస్తాయని మీకు తెలుసా? ఖాళీ కడుపుతో టీ తాగడం అనేది కేవలం ఒక అలవాటు మాత్రమే కాదు, అది మీ జీర్ణవ్యవస్థను దెబ్బతీసే ప్రమాదకరమైన సంకేతం కూడా కావచ్చు. టీలో ఉండే కెఫీన్ శరీరానికి తక్షణమే ఉత్సాహాన్ని ఇస్తుందని మనం భావిస్తాం. కానీ, పరగడుపున దీనిని తీసుకోవడం వల్ల కడుపులో యాసిడ్ స్రావం ఒక్కసారిగా పెరుగుతుంది. దీనివల్ల అజీర్ణం, ఛాతీలో మంట మరియు కడుపులో అసౌకర్యం వంటి సమస్యలు తలెత్తుతాయి. ఈ అలవాటును దీర్ఘకాలం పాటు కొనసాగిస్తే, కడుపు లోపల ఉండే సున్నితమైన పొర దెబ్బతిని, కడుపులో అల్సర్లు వచ్చే ప్రమాదం కూడా ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. డీహైడ్రేషన్: రాత్రంతా నిద్రపోయి ఉదయం లేవగానే మన శరీరం సహజంగానే కొంత డీహైడ్రేషన్‌కు గురై ఉంటుంది. టీకి మూత్రవిసర్జనను ప్రేరేపించే గుణం ఉండటం వల్ల, ఖాళీ కడుపుతో దీనిని తాగినప్పుడు శరీరంలోని ద్రవాలు మరింత తగ్గిపోతాయి. దీనివల్ల రోజు మొదట్లోనే తీవ్రమైన అలసట, నీరసం మరియు తలనొప్పి వంటి లక్షణాలు కనిపిస్తాయి. చాలామంది తమకు టీ తాగకపోవడం వల్ల తలనొప్పి వస్తుందని భావిస్తారు, కానీ వాస్తవానికి టీ వల్ల కలిగే డీహైడ్రేషన్ కూడా ఒక కారణం కావచ్చు. ఉదయాన్నే లేవగానే టీకి బదులుగా ఒక గ్లాసు గోరువెచ్చని నీటిని తాగడం అత్యంత ఉత్తమమైన అలవాటు. నీరు తాగడం వల్ల శరీరంలోని విషతుల్యాలు బయటకు వెళ్లిపోతాయి మరియు జీర్ణవ్యవస్థ ఉత్తేజితమవుతుంది. ఒకవేళ మీరు టీ తాగాలనుకుంటే, ఏదైనా అల్పాహారం లేదా భోజనం చేసిన తర్వాత తీసుకోవడం సురక్షితం. అప్పుడు ఆహారం కడుపులో ఉండటం వల్ల టీలోని కెఫీన్ నేరుగా కడుపు గోడలపై ప్రభావం చూపదు. చిన్నపాటి మార్పులే పెద్ద ఆరోగ్య ఫలితాలను ఇస్తాయి. టీలో అల్లం లేదా యాలకులు వంటి సహజ పదార్థాలు చేర్చుకోవడం మంచిదే అయినప్పటికీ, అది పరగడుపున తాగకపోవడమే శ్రేయస్కరం. ఉదయాన్నే నీటితో పాటు కొన్ని నానబెట్టిన బాదం పప్పులు లేదా వాల్‌నట్స్ తీసుకోవడం వల్ల మీ శరీరానికి తగిన పోషణ లభిస్తుంది. ఆరోగ్యకరమైన జీవనశైలి కోసం మీ ఉదయపు అలవాట్లను ఒక్కసారి పునరాలోచించుకోండి.

# దానిమ్మ తొక్కలను చెత్తలో పడేస్తున్నారా?



ఆయుర్వేదం ప్రకారం ప్రకృతిలో దొరికే ప్రతి వస్తువు ఒక ఔషధమే. ఈ క్రమంలో దానిమ్మ పండును పోషకాల గని అని పిలుస్తాం. కానీ పండు కంటే దాని తొక్కలోనే ఎక్కువ యాంటీఆక్సిడెంట్లు, మినరల్స్ ఉంటాయని పరిశోధనలు చెబుతున్నాయి. సాధారణంగా మనం దానిమ్మ పండును తిని, దాని తొక్కలను వేస్ట్ అని భావించి చెత్తబుట్టలో పారేస్తుంటాం. కానీ ఆయుర్వేదం, ఆధునిక పోషకాహార నిపుణుల ప్రకారం.. పండు కంటే దానిమ్మ తొక్కలోనే అత్యధిక ఆరోగ్య ప్రయోజనాలు దాగి ఉన్నాయి. ఇందులో ఉండే ఫినోలిక్ ఆమ్లం, ఫ్లేవనాయిడ్లు, టానిన్లు, యాంటీఆక్సిడెంట్లు మన శరీరానికి ఒక రక్షణ కవచంలా పనిచేస్తాయి. మెరిసే చర్మం కోసం సహజమైన ఫేస్ ప్యాక్: ముఖంపై మొటిమలు, నల్లటి మచ్చలు లేదా గుల్లలతో బాధపడేవారికి దానిమ్మ తొక్క ఒక వరప్రసాదం. ఎండిన దానిమ్మ తొక్కల పొడిని కొద్దిగా గులాబీ నీటితో కలిపి పేస్ట్‌లా చేయండి. ఈ ప్యాక్‌ను వారానికి రెండుసార్లు ముఖానికి రాసుకుంటే, చర్మంపై ఉండే బ్యాక్టీరియా నశించి, చర్మం కాంతివంతంగా మారుతుంది. ఇది రసాయనాలు లేని సహజమైన సౌందర్య సాధనం. కడుపు సమస్యలకు చెక్: వేసవి కాలంలో వేధించే విరేచనాలు లేదా రక్తవిరేచనాల వంటి సమస్యలకు దానిమ్మ తొక్క పొడి అద్భుతంగా పనిచేస్తుంది. గ్లాసు మజ్జిగలో దానిమ్మ తొక్కల పొడిని, కొద్దిగా వేయించిన జీలకర్ర పొడిని కలిపి తాగాలి. ఇది కడుపులోని హానికరమైన బ్యాక్టీరియాను చంపి, పేగుల వాపును తగ్గిస్తుంది. జీర్ణక్రియను సమతుల్యం చేయడంలో ఇది కీలకంగా మారుతుంది. జుట్టు రాలడం - చుండ్రుకు పరిష్కారం: దానిమ్మ తొక్కలు జుట్టు కుదుళ్లను బలపరుస్తాయి. వీటిని జుట్టుకు పట్టించడం వల్ల జుట్టు రాలడం తగ్గడమే కాకుండా చుండ్రు సమస్య నుండి శాశ్వత ఉపశమనం లభిస్తుంది. ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్లు జుట్టును ఆరోగ్యంగా ఉంచుతాయి. మొలల సమస్యకు ఆయుర్వేద విరుగుడు: మలబద్ధకం, మొలల సమస్యతో బాధపడేవారు ఆయుర్వేద నిపుణుల సలహా మేరకు దానిమ్మ పొడిని మజ్జిగతో కలిపి తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరిచి, మలబద్ధకం నుండి ఉపశమనం కలిగిస్తుంది.




## పెద్ద యాక్సిడెంట్.. ఇండస్ట్రీలో ఎవరూ పట్టించుకోలేదు.. హీరో ఆవేదన

టాలీవుడ్ హీరో శర్వానంద్ ఈ మధ్య చెప్పి మరీ హిట్ కొడుతున్నాడు. ఈ ఏడాది సంక్రాంతికి 'నారీ నారీ నడుమ మురారి' మూవీతో విజయం అందుకున్నాడు. ఇప్పుడు సమ్మర్‌లో 'బైకర్' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఈ చిత్రానికి ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభిస్తోంది. ఈ క్రమంలో ఓ ఇంటర్వ్యూలో శర్వానంద్ తన కెరీర్‌లో ఎదురైన చేదు అనుభవాన్ని పంచుకున్నాడు. శర్వానంద్ మాట్లాడుతూ.. నేనెప్పుడూ స్టార్‌డమ్‌ను దృష్టిలో పెట్టుకుని సినిమాలు చేయలేదు. కేవలం కథల్ని మాత్రమే నమ్ముకుంటూ ముందుకు వెళ్లాను. జాను మూవీ కోసం థాయ్‌లాండ్‌లో స్కైడైవింగ్ చేస్తూ పెద్ద ప్రమాదానికి గురయ్యాను. అది కేవలం సినిమా కోసమే చేశాను.. నేను ప్రాణాపాయ స్థితిలో ఉంటే ఇండస్ట్రీలో ఎవరూ స్పందించలేదు. అది చూసి బాధ పడ్డాను. అసలు నాకు ప్రమాదం జరిగిందని కూడా కొందరికి తెలియనే తెలియదు. అంటే నేను అంత తక్కువవాడినా? నేను సరిగా కష్టపడట్లేదా? నా పనైపోయిందా? అని చాలా ఫీలయ్యాను. బైకర్‌తో నేనేంటో నిరూపించుకోవాలనుకున్నాను, నిరూపించుకున్నాను అని శర్వానంద్ తెలిపాడు. ఇది విన్న అభిమానులు శర్వా మనసులో ఇంత బాధ ఉందా? అని కామెంట్లు చేస్తున్నారు.

## సినిమా పండగకు డేట్స్ ఫిక్స్.. 99, 100వ ఆస్కార్ వేడుకల షెడ్యూల్ విడుదల!




ప్రపంచవ్యాప్తంగా సినీ ప్రియులను ఎంతగానో ఆకట్టుకునే ఆస్కార్ అవార్డుల వేడుకలకు సంబంధించి అకాడమీ ఆఫ్ మోషన్ పిక్చర్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ కీలక ప్రకటన చేసింది. రాబోయే 99వ మరియు 100వ అకాడమీ అవార్డుల ప్రదానోత్సవ తేదీలను అధికారికంగా ఖరారు చేస్తూ షెడ్యూల్‌ను విడుదల చేసింది. దీని ప్రకారం, 99వ ఆస్కార్ వేడుకను 2027 మార్చి 14న, అలాగే ప్రతిష్టాత్మకమైన 100వ ఆస్కార్ వేడుకను 2028 మార్చి 5న నిర్వహించబోతున్నట్లు ప్రకటించింది. హాలీవుడ్‌లోని డాల్బీ థియేటర్ వేదికగా జరగనున్న ఈ రెండు వేడుకలు ఏబీసీ నెట్‌వర్క్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం కానున్నాయి. అయితే, 2029 నుంచి ఆస్కార్ చరిత్రలో పెను మార్పులు సంభవించబోతున్నాయి. సుదీర్ఘ కాలంగా కొనసాగుతున్న డాల్బీ థియేటర్ వేదికను వదిలి, 2029 నుంచి లాస్ ఏంజిల్స్‌లోని పీకాక్ థియేటర్‌లో ఈ వేడుకలను నిర్వహించాలని అకాడమీ నిర్ణయించింది. అంతేకాకుండా దశాబ్దాల పాటు కొనసాగిన టీవీ బ్రాడ్‌కాస్టింగ్‌కు స్వస్తి పలుకుతూ, 2029 నుండి ఆస్కార్ వేడుకలను నేరుగా యూట్యూబ్‌లో ప్రపంచవ్యాప్తంగా ప్రసారం చేయబోతున్నారు. 2026-2027 అవార్డుల సీజన్‌కు సంబంధించి, 2026 ఏడాది పొడవునా విడుదలయ్యే సినిమాలు అవార్డులకు అర్హత పొందుతాయని, 2027 జనవరి 21న నామినేషన్లను ప్రకటిస్తామని అకాడమీ స్పష్టం చేసింది. గత ఏడాది ప్రేక్షకుల నుంచి వ్యూస్ తగ్గిన నేపథ్యంలో గ్లోబల్ రీచ్ పెంచుకోవడానికి డిజిటల్ ప్లాట్‌ఫారమ్ వైపు అడుగులు వేయడం సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.



## రాకా కేవలం సినిమా మాత్రమే కాదు.. అంతకు మించి: అట్లీ ట్వీట్ వైరల్

ఐకాన్ స్టార్ అభిమానులకు ఈ రోజు పండగే. బన్నీ బర్త్ డే సందర్భంగా అదిరిపోయే సర్‌ప్రైజ్ ఇచ్చారు డైరెక్టర్ అట్లీ. ఎక్కడా లీక్ కాకుండా అల్లు అర్జున్- అట్లీ కాంబోలో వస్తోన్న మూవీ టైటిల్ రివీల్ చేశారు. బన్నీ పుట్టినరోజున మూవీ టైటిల్ ప్రకటించారు. అంతేకాకుండా ఫస్ట్ లుక్ పోస్టర్ ఫ్యాన్స్‌ను విపరీతంగా ఆకట్టుకుంటోంది. తొలిసారి వీరిద్దరి కాంబినేషన్‌లో వస్తోన్న మూవీకి రాకా అనే ఇంట్రెస్టింగ్ టైటిల్ ఫిక్స్ చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ అట్లీ.. హీరో అ?ల్లు అర్జున్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. హ్యాపీ బర్త్ డే అల్లు అర్జున్ సార్ అంటూ ట్విటర్‌లో రాసుకొచ్చారు. రాకా కేవలం సినిమా మాత్రమే కాదన్నారు. కొన్నేళ్లుగా నా వెంట మోసుకొస్తున్న భాగమన్నారు. 18 ఏళ్లుగా ఒకే ఒక్క ఆలోచనతో ఉన్నా.. ?అది ఎప్పటికీ మసకబారకుండా చూసుకున్నానని అట్లీ ట్వీట్ చేశారు. అది నన్ను పరీక్షించడమే కాకుండా తీర్చిదిద్దేలా చేసిందన్నారు. ప్రతి సందర్భంలోనూ నాకు తోడుగా నిలిచిందని రాసుకొచ్చారు. నిజం చెప్పాలంటే... ఇది కేవలం ఆరంభం మాత్రమేనని అట్లీ పోస్ట్ చేశారు.

## నేను ఇండస్ట్రీలో ఉన్నానంటే ఆ హీరోనే కారణం.. తన వల్లే..

తెరపై అవకాశాలు సంపాదించడం అంత ఈజీ కాదు. ఒక్క ఛాన్స్ రావడానికి కొందరికి ఏళ్లకు యేళ్లు పడుతుంది. మరికొందరికి వెంటనే అవకాశం వచ్చినా దాన్ని సద్వినియోగం చేసుకుని ముందుకు వెళ్లడం కష్టంగా మారుతుంది. అందులోనూ బుల్లితెర నుంచి వెండితెరకు షిఫ్ట్ అయ్యే క్రమంలో ఎన్నో సవాళ్లు ఎదురవుతాయి. ఆ ఛాలెంజెస్‌ను దాటుకుని బుల్లితెర నటి అన్న ట్యాగ్ నుంచి స్టార్ హీరోయిన్ స్టేటస్ అందుకుంది మృణాల్ ఠాకూర్.

**సీరియల్ నుంచి సినిమాల్లోకి..**


2012లో ముజ్‌సే కుచ్ కేటి.. యే ఖామోషియాన్ సీరియల్‌లో నటించింది. తర్వాత అర్జున్, కుంకుమ భాగ్య సీరియల్‌లో యాక్ట్ చేసింది. ఆ తర్వాత మరాఠిలో ఒకే ఏడాది (2014) మూడు సినిమాలు చేసింది. అయినా మృణాల్ ఠాకూర్‌కు బ్రేక్ రాలేదు. మళ్లీ సినిమా చేయడానికి నాలుగేళ్లు పట్టింది. అయితే ఓ హీరోతో చేసిన యాడ్ వల్ల తన కెరీర్ మలుపు తిరిగిందంటోంది మరాఠి బ్యూటీ.

**ఆ హీరో వల్లే..**

మృణాల్ ఠాకూర్ తెలుగులో సీతారామం, హాయ్ నాన్న సినిమాలతో స్టార్ హీరోయిన్‌గా మారిపోయింది. ప్రస్తుతం ఆమె ప్రధాన పాత్రలో నటించిన చిత్రం డెకాయిట్. ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో మృణాల్ మాట్లాడుతూ.. హీరో రణ్‌వీర్ సింగ్ నా లక్కీ చార్మ్. నేను చిత్రపరిశ్రమలో ఉండటానికి ఆయనే కారణం. కెరీర్ తొలినాళ్లలో మోడల్‌గా ఆయనతో కలిసి ఓ హెయిర్‌బ్రాండ్ యాడ్‌లో నటించాను. ఆ వాణిజ్య ప్రకటన రిలీజైన తర్వాతే చాలామంది దర్శకనిర్మాతలు నన్ను గుర్తించడం మొదలుపెట్టారు. అందుకే ఈ సక్సెస్ క్రెడిట్ అంతా ఆయనే ఇస్తాను. ఆయన నాకెంతో సాయం చేశారు. తనెప్పుడూ సానుకూల దృక్పథంలో ఉంటాడు.

**సినిమా**

ధురంధర్ మూవీలో అయితే నాకు రణ్‌వీర్ కనిపించలేదు, హంజా మాత్రమే కనిపించాడు. అంత అద్భుతంగా నటించాడు. ఆయన ఇలాంటి బ్లాక్‌బస్టర్స్ మరెన్నో అందుకోవాలి అని చెప్పుకొచ్చింది. కాగా రణ్‌వీర్ సింగ్ ప్రధాన పాత్రలో నటించిన ధురంధర్ మూవీ గతేడాది డిసెంబర్‌లో విడుదలైంది. ఆదిత్య ధర్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం బ్లాక్‌బస్టర్ అవగా.. ఈ ఏడాది మార్చి 19న దానికి సీక్వెల్ వచ్చింది. అదే ధురంధర్: ద రివేంజ్. రూ.1500 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతోంది.



## పెద్ది ఐటమ్ సాంగ్... యంగ్ హీరోయిన్‌కు ఛాన్స్!

రామ్ చరణ్ పెద్ది మూవీ కోసం మెగా ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. బుచ్చిబాబు సనా డైరెక్షన్‌లో వస్తోన్న ఈ మూవీని రూరల్ స్పోర్ట్స్ డ్రామాగా తెరకెక్కిస్తున్నారు. శ్రీకాకుళం బ్యాక్ డ్రాప్‌లో ఈ స్టోరీ ఉండనుంది. ఇటీవల రామ్ చరణ్ బర్త్ డే సందర్భంగా గ్లింప్స్ రిలీజ్ చేయగా అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంది. రామ్ చరణ్ రెగ్యులర్ లుక్ హైలెట్‌గా నిలిచింది. ఈ చిత్రంలో బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ చివరిదశకు చేరుకుంది. అన్ని అనుకున్నట్లు జరిగితే ఏప్రిల్ 30న పెద్ది థియేటర్లలో సందడి చేయనుంది. ఈ మూవీలో ఓ స్పెషల్ ఐటమ్ సాంగ్ కూడా ఉండనుంది. ఈ పాటకు ఇప్పటికే మృణాల్ ఠాకూర్‌ను సంప్రదించినట్లు తెలుస్తోంది. అయితే దీనిపై ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. తాజాగా టాలీవుడ్‌లో మరో యంగ్ హీరోయిన్ పేరు వినిపిస్తోంది. ఇటీవలే కపుల్ ఫ్రెండ్లీ మూవీలో హిట్ కొట్టిన మానస వారణాసిని ఎంపిక చేసేందుకు మొగ్గు చూపుతున్నారని టాక్. యంగ్ హీరోయిన్ అయితే ఈ పాట మరింత హైలెట్ అయ్యేలా ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు ఈ సాంగ్ చేసేందుకు మృణాల్ ఠాకూర్ నో చెప్పినట్లు సమాచారం. ??అయితే మానస వారణాసి ఎంపికపై ఇంకా అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. అంతకుముందు మానస వారణాసి మహేశ్ బాబు మేనల్లుడు గల్లా జయదేవ్ హీరోగా నటించిన 'దేవకీ నందన వాసుదేవ' సినిమాతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది.



## బిజినెస్

# ఇండియాలో యూరియా సంక్షోభం

### రెపో రేటు యథాతథం
### ఈఎంఐలపై ఉపశమనం లేదు



రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) కీలక నిర్ణయం తీసుకుంది. దేశంలో వడ్డీ రేట్లను యథాతథంగా ఉంచుతూ రెపో రేటును 5.25 శాతం వద్ద కొనసాగించాలని ద్రవ్య విధాన కమిటీ నిర్ణయించింది. మధ్యప్రాచ్యం లో కొనసాగుతున్న సంక్షోభం ప్రపం చ ఆర్థిక వ్యవస్థను మాంద్యంలోకి నెడుతున్నప్పటికీ వడ్డీ రేట్లలో తగ్గింపు లేకపోవడం నిరాశ కలిగించింది. ఈ కమిటీకి ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా నేతృత్వం వహిస్తున్నారు. ఈ నిర్ణయంతో గృహ రుణాలు, వ్యక్తిగత రుణాలపై ఈఎంఐలు తగ్గే అవకాశాలు తగ్గిపోయాయి. వడ్డీ రేట్లలో కోత కోసం ఎదురుచూస్తున్న సామాన్యులకు ఇది నిరాశ కలిగించే అంశంగా మారింది.కార్పొరేట్ ప్రయోజనాలను పరిరక్షించే కేంద్ర విధానాలు కొనసాగుతున్నప్పటికీ, సామాన్యుడి కుటుంబ బడ్జెట్‌పై ప్రభావం చూపే వడ్డీ భారాన్ని తగ్గించడంలో ఆర్‌బిఐ విఫలమవుతోంది. విదేశీ మార్కెట్లలో ఉన్న అనిశ్చితి భారత ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపే అవకాశం ఉంది. రాబోయే నెలల్లో ద్రవ్యోల్బణం మరింత పెరిగే అవకాశం ఉంది. ఇక రూపాయి విలువ పడిపోకుండా నియంత్రించడం కూడా ఆర్‌బిఐ ప్రధాన లక్ష్యంగా కనిపిస్తోంది. అదే సమయంలో ద్రవ్యోల్బణాన్ని 2 నుంచి 6 శాతం పరిధిలో (4 శాతం లక్ష్యంతో) నియంత్రించడానికి చర్యలు కొనసాగుతున్నాయి.

### ఐపీఓ అనుమతుల చెల్లుబాటు
### గడువు పొడిగించిన సెబీ




తొలి పబ్లిక్ ఆఫర్ (ఐపీఓ)ల నిర్వహణకు ఇచ్చిన అనుమతుల చెల్లుబాటు గడువును సెప్టెంబరు 30 వరకు సెబీ పొడిగించింది. పశ్చిమాసియా ఉద్రిక్తతల వల్ల, మార్కెట్లు ఒడుదొడుకులకు లోనవుతుండటంతో పలు కంపెనీలు పబ్లిక్ ఇష్యూలను వాయిదా వేయాలని యోచిస్తున్నాయి. సెబీ తీసుకున్న తాజా నిర్ణయంతో ఇలాంటి కంపెనీలకు ప్రయోజనం కలగనుంది. 2026 ఏప్రిల్ 1 నుంచి 2026 సెప్టెంబరు 30 మధ్య ముగియనున్న ఐపీఓ నిర్వహణ అనుమతుల చెల్లుబాటు సమయాన్ని, 2026 సెప్టెంబరు 30 వరకు పొడిగిస్తున్నట్లు సెబీ తెలిపింది. ఈ ఏడాది ఏప్రిల్ 1 నుంచి సెప్టెంబరు 30 మధ్య, కనీస ప్రజల వాటా నిబంధనలను పాటించాల్సిన గడువు ముగియనున్న కంపెనీలపైనా ఎలాంటి చర్యలు చేపట్టబోమని తెలిపింది. కొవిడ్-19 పరిణామాల సమయంలోనూ ఇదే తరహా ఉపశమన చర్యలను సెబీ చేపట్టింది. ప్రస్తుత నిబంధనల ప్రకారం.. సెబీ అనుమతులు లభించాక 12 లేదా 18 నెలల్లోగా పబ్లిక్ ఇష్యూను కంపెనీలు నిర్వహించాలి. పశ్చిమాసియా అనిశ్చితుల్లో మార్కెట్లు తీవ్ర ఒడుదొడుకులకు లోనవుతుండటంతో, కేపిటల్ మార్కెట్ల నుంచి నిధుల సమీకరణ, 25% కనీస ప్రజల వాటా నిబంధన పాటింపు విషయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని సెబీకి పలువురు విన్నవించారు. దీనిని పరిగణనలోకి తీసుకుని, ఐపీఓ అనుమతుల చెల్లుబాటు గడువును పెంచాలని సెబీ నిర్ణయించింది.



మధ్యప్రాచ్య యుద్ధం కారణంగా ఇంధన సరఫరాలో అంతరాయం ఏర్పడింది. దీని ప్రభావం ప్రపంచవ్యాప్తంగా ప్రతీ దేశం పైనా, ప్రతీ రంగం మీదా పడింది. భారత్‌లోనూ ఇదే పరిస్థితి కనబడుతోంది. దేశంలో ప్రధాన ఎరువైన యూరి యా కొరత ఏర్పడే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. మోడీ సర్కారుకు ముందు చూపు లోపిం చడం కారణంగానే ఈ పరిస్థితి ఎదురువుతో ందని వివరిస్తు న్నారు. అలాగే రైతులు యూరియా వినియోగం పెంచారనీ, పర్యవేక్షించాల్సిన యంత్రా ంగాలు ఏమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే దేశంలో యూరియా సంక్షోభం తీవ్రమై, అది ఆహార ఉత్పత్తిపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కేంద్రంలోని మోడీ సర్కారు నిద్ర వీడి ప్రస్తుత సమస్యకు పరిష్కారం వెతకాలని సూచిస్తున్నారు. మధ్యప్రాచ్యంలో జరుగుతోన్న యుద్ధం కారణంగా ముడి చమురు ధరలు భారీగా పెరిగాయి. అలాగే ఎల్‌పీజీ కొరత ఏర్పడింది. చమురు, గ్యాస్ సరఫరాలో అంతరాయంతో పలు రంగాలు ప్రభావితమవుతున్నాయి. ముఖ్యంగా ఎల్ఎన్‌జీ సరఫరా తగ్గడంతో భారత్‌లో యూరి యా ఉత్పత్తి దెబ్బతింటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇక రైతులు ఎన్‌పీకే ఎరువుల సరైన నిష్పత్తిని పాటించడం లేదని అధికారులు చెప్తున్నారు. శాస్త్రీయంగా సరైన ఎరువు నిష్పత్తి 4:2:1 (నైట్రోజన్:ఫాస్పరస్:పొటాష్)గా ఉండాలి. ఇందులో నైట్రోజన్ భాగమే యూరియా. ఇది పంటలకు తక్షణ ఫలితాలు ఇస్తుంది కానీ దీర్ఘకాలంలో నేల సారాన్ని తగ్గిస్తుంది. యూరియాలో 46 శాతం నైట్రోజన్ ఉంటుంది. భారత్‌లో రైతులు అధిక దిగుబడుల కోసం యూరియాను ఎక్కువగా వాడుతున్నారు. సరైన నిష్పత్తి 4:2:1 కాగా.. ప్రస్తుతం ఇది సగటున 9:3:1కి పెరిగింది. అంటే ప్రతీ ఒక కిలో పొటాష్‌కు రైతులు 9 కిలోలకు పైగా నైట్రోజన్‌ను వాడుతున్నారు. కొన్ని రాష్ట్రాల్లో పరిస్థితి మరింత తీవ్రంగా ఉంది. ఉదాహరణకు, నాగాలాండ్‌లో 1కిలో పొటాష్‌కు 101 కిలోల నైట్రోజన్ వాడుతున్నారు. తెలంగాణలో ఇది 12.6 కిలోలుగా ఉంది. నిపుణులు చెప్తున్నదాని ప్రకారం.. రైతులు అధిక యూరియా వాడడం వల్ల నేల నాణ్యత తగ్గింది. దీంతో మరింత యూరియా అవసరం అవుతోంది. ఎల్ఎన్‌జీ సరఫరా తగ్గడంతో యూరియా ఉత్పత్తి తగ్గే ప్రమాదం ఉంది. అందుకే, నిపుణులు నైట్రోజన్ వినియోగాన్ని 9.3 కిలలో నుంచి 4 కిలోలకు తగ్గించాలని సూచిస్తున్నారు. అయితే ఇది అమలు చేయడం సులభం కాదనీ, ఎందుకంటే నేల ఇప్పటికే నైట్రోజన్‌పై ఆధారపడే స్థితికి చేరుకుందని వారు చెప్తున్నారు.

## భారతవృద్ధికి ముడి చమురు విఘాతం




పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధంతో భగ్గుమంటున్న చమురు మంట భారత వృద్ధి రేటుకు విఘాతాన్ని కల్పించనుందని అంతర్జాతీయ ఫైనాన్షియల్ దిగ్గజం మోర్గన్ స్టాన్లే హెచ్చరించింది. ముడి చమురు ధరలు ఒక్క త్రైమాసికం పాటు బ్యారెల్‌కు 150 డాలర్లకు చేరితే ఆర్థిక సంవత్సరం 2026-27లో భారత వృద్ధి 5.7 శాతానికి పడిపోయే ప్రమాదం ఉందని విశ్లేషించింది. కరోనా మహమ్మారి తర్వాత భారత్ నమోదు చేసే అత్యల్ప వృద్ధిరేటు ఇదే అవుతుందని మంగళవారం విడుదల చేసిన చేసిన నివేదికలో తెలిపింది. ప్రస్తుతం బ్రెంట్ క్రూడ్ ధర ఇప్పటికే 111 డాలర్ల పైనే కొనసాగుతుండటం.. ముఖ్యంగా హోర్ముజ్ జలసంధి వద్ద నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఈ అంచనాలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. చమురు ధరల పెరుగుదల దేశ ఆర్థిక స్థిరత్వాన్ని కూడా తీవ్రంగా దెబ్బతీసే అవకాశం ఉంది. ఒకవేళ చమురు 150 డాలర్ల మార్కును తాకితే.. వినియోగదారుల ధరల సూచీ (సీపీఐ) ఆధారిత ద్రవ్యోల్బణం రిజర్వ్ బ్యాంక్ గరిష్ట పరిమితి అయిన 6 శాతం దాటిపోవచ్చని మోర్గాన్ స్టాన్లీ అంచనా వేసింది. దీనికి తోడు కరెంట్ అకౌంట్ లోటు (సీఏడీ) కూడా జీడీపీలో 3 శాతానికి పెరిగే ముప్పు ఉంది. సాధారణ పరిస్థితుల్లో బ్రెంట్ క్రూడ్ సగటున 95 డాలర్ల అంచనాతో భారత జీడీపీని గతంలోని 6.5 శాతం నుంచి 6.2 శాతానికి తగ్గించింది. అలాగే ద్రవ్యోల్బణం అంచనాను 5.1 శాతానికి పెంచడం గమనార్హం. ఈ వృద్ధి మందగమనానికి ప్రధానంగా మూడు కారణాలను నివేదిక విశ్లేషించింది. ఇంధనం, ముడి సరుకుల ధరలు పెరగడం వల్ల ఉత్పత్తి వ్యయం అధికమై తయారీ రంగంపై ప్రభావం పడుతుంది. రెండోది నిత్యావసర వస్తువుల ధరలు పెరగడం వల్ల సామాన్యుల కొనుగోలు శక్తి తగ్గి వినియోగం మందగిస్తుంది. ఇక మూడో కారణం అంతర్జాతీయంగా నెలకొన్న ఉద్రిక్తతల వల్ల ప్రభావిత ప్రాంతాలకు ఎగుమతులు తగ్గడం. వెరసి, ముడిచమురు ధరల పెరుగుదల భారత ఆర్థిక వ్యవస్థపై బహుముఖ ప్రభావం చూపే అవకాశం ఉందని మోర్గాన్ స్టాన్లీ స్పష్టం చేసింది.

### భారీగా తగ్గిన చమురు ధరలు



ఇరాన్‌పై తలపెట్టిన సైనిక దాడులను రెండు వారాల పాటు నిలిపివేస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు చేసిన ప్రకటనతో అంతర్జాతీయ మార్కెట్లపై తక్షణ ప్రభావం పడింది. గల్ఫ్ ప్రాంతంలో యుద్ధ భయాలు తాత్కాలి కంగా తొలగిపోవడంతో ముడి చమురు ధరలు భారీగా పడిపోయాయి. స్టాక్ మార్కెట్లు సానుకూలంగా స్పందిం చాయి. గత కొన్ని వారాలుగా హర్మూజ్ జలసంధి వద్ద నెలకొన్న ఉద్రిక్తతల కారణంగా పెరుగుతూ.. వచ్చిన ముడి చమురు ధరలు, ట్రంప్ ప్రకటనతో 100 డాలర్ల కంటే దిగువకు పడిపోయాయి. హర్మూజ్ జలసంధిని ఇరాన్ తిరిగి తెరవాలనే షరతుపై దాడులను నిలిపివేస్తున్నట్లు ట్రంప్ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్' లో వెల్లడించారు. అమెరికా ప్రధాన సూచీల ఫ్యూచర్స్ 2 శాతానికి పైగా పెరిగాయి. ప్రపంచంలోని ఐదో వంతు చమురు రవాణాకు కీలకమైన హర్మూజ్ జలసంధిలో ఇరాన్ ఆంక్షలు విధించడంతో సరఫరాపై ఆందోళనలు పెరిగి ధరలు పెరిగాయి. తాజా పరిణామాలతో అమెరికా మార్కెట్లతో పాటు జపాన్ నిక్కీ, దక్షిణ కొరియా కోస్పి సూచీలు పుంజుకున్నాయి.

## స్పోర్ట్స్

# 'ధోనికి ఇప్పుడంత సీన్ లేదు.. ఒత్తిడిలోనూ నావి సరైన నిర్ణయాలే'



సన్‌రైజర్స్ హైదరాబాద్ స్టార్ హెన్రిచ్ క్లాసెన్ ఆసక్తికర విషయం వెల్లడించాడు. ఒత్తిడిలోనూ తాను సరైన నిర్ణయాలు తీసుకోవడం వెనుక ఓ కంటి డాక్టర్ ఉన్నారన్నాడు. ఐపీఎల్-2026లో సన్‌రైజర్స్ తరఫున నిలకడైన బ్యాటర్‌గా క్లాసెన్ కొనసాగుతున్నాడు.

**రెండు హాఫ్ సెంచరీలు**

గతంలో వికెట్ కీపర్‌గానూ సేవలు అందించిన క్లాసెన్‌కు.. ఇషాన్ కిషన్ (×ంష్ఠుఱ ఖఱంష్ఠుఱ) రాకతో ఈ బాధ్యతల నుంచి విముక్తి లభించింది. ఇక ఈసారి నాలుగు లేదంటే ఐదో స్థానంలోనే అతడు బ్యాటింగ్‌కు వస్తున్నాడు. ఇప్పటికి ఆడిన మూడు మ్యాచ్‌లలో వరుసగా 31, 52, 62 పరుగులు సాధించాడు. కాగా సౌతాఫ్రికాకు చెందిన క్లాసెన్ ఇప్పటికే అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన సంగతి తెలిసిందే. అయినప్పటికీ తాను విజయవంతమైన, నిలకడైన ఆటగాడిగా కొనసాగడం వెనుక కంటి డాక్టర్ ఉన్నారని క్లాసెన్ తాజాగా వెల్లడించాడు. ఈ మేరకు స్పోర్ట్స్‌స్టార్ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ..

**ఒత్తిడిలో ఉన్నప్పటికీ సరైన నిర్ణయాలు**

"కేప్‌టౌన్‌లో షెరిల్లీ అనే పేరు గల కంటి డాక్టర్ సూచనలతో నన్ను నేను మెరుగుపరచుకునే ప్రయత్నం చేస్తున్నాను. అక్కడ మేము దీనిని జువవ+ఎఎ అని పిలుస్తాము. ఒత్తిడిలో ఉన్నప్పటికీ సరైన నిర్ణయాలు తీసుకోవడంలో ఇది ఉపయోగపడుతుంది. గత ఏడాది కాలంగా నాకు ఇది మంచి ఫలితాలను ఇస్తోంది. నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం పెరిగింది. ఏ విషయంలోనైనా త్వరితగతిన స్పందించి నిర్ణయాలు తీసుకోగలుగుతున్నాను" అని హెన్రిచ్ క్లాసెన్ చెప్పుకొచ్చాడు. ఇదిలా ఉంటే.. ఈ సీజన్‌లో ఇప్పటి వరకు మూడు మ్యాచ్‌లు ఆడిన సన్‌రైజర్స్ ఒక్కటి మాత్రమే గెలిచింది. తదుపరి చెపాక్ వేదికగా చెన్నై సూపర్ కింగ్స్‌తో శనివారం తలపడనుంది. ఈ నేపథ్యంలో సీఎస్‌కే దిగ్గజం, గాయం వల్ల ఆరంభ మ్యాచ్‌లకు దూరమైన మహేంద్ర సింగ్ ధోని గురించి ప్రస్తావన రాగా..

**ధోనికి ఇప్పుడంత సీన్ లేదు**

"సాధారణంగా అతడు మైదానంలోకి వస్తున్నాడంటే ప్రేక్షకుల నుంచి స్పందన కారణంగా మనం చుట్టుపక్కల ఏం జరుగుతుందో వినలేము. అయితే, ఈసారి అతడు లేడు కాబట్టి ప్రేక్షకులు కాస్త నిశ్శబ్దంగానే ఉంటారు. అది మాకు కలిసి వస్తుంది. అయితే, కెప్టెన్‌గా ధోని గతేడాది కాస్తైనా ప్రభావం చూపినా ఆటగాడిగా మాత్రం పెద్దగా ఆకట్టుకో లేదు. కేవలం ఐదు నుంచి పది బంతులు మాత్రమే ఎదుర్కొ న్నాడు. కాబట్టి ఒకవేళ ఈసారి కూడా జట్టుతో ఉన్నా పెద్దగా ప్రభావం చూపకపోవచ్చు" అని క్లాసెన్ అభిప్రాయపడ్డాడు.

### బుమ్రా వేసిన తొలి బంతినే .. సిక్సర్ కొట్టిన సూర్యవంశీ..



**గౌహతి:** రాజస్థాన్ రాయల్స్ బ్యాటర్ వైభవ్ సూర్యవంశీ తన పవర్ స్ట్రోక్స్‌తో సత్తా చాటాడు. ముంబై ఇండియన్స్‌తో జరిగిన ఐపీఎల్ మ్యాచ్‌లో బెంబేలెత్తించాడు. బుమ్రా వేసిన తొలి బంతినే అతను సిక్సర్‌గా కొట్టాడు. అనుకున్నట్లే యువ బ్యాటర్ వైభవ్ తన స్ట్రోక్ ప్లేతో ఆకట్టుకున్నాడు. గౌహతిలో జరిగిన మ్యాచ్‌లో 27 రన్స్ తేడాతో ముంబైపై ఆర్‌ఆర్ జట్టు గెలిచింది. సూర్యవంశీ కేవలం 14 బంతుల్లో 39 రన్స్ చేశాడు. దాంట్లో అయిదు సిక్సర్లు, ఓ ఫోర్ ఉన్నాయి. వర్షం వల్ల 11 ఓవర్లకు కుదిరించిన ఈ మ్యాచ్‌లో వైభవ్, జైస్వాల్ తొలి వికెట్‌కు 80 రన్స్ జోడించారు. ఫస్ట్ ఓవర్‌లో జైస్వాల్ 24 రన్స్ చేయగా, ఇక రెండో ఓవర్‌లో తొలి బంతినే సూర్యవంశీ సిక్సర్‌గా మలిచాడు. మేటి బౌలర్ బుమ్రా ఆ బంతిని 131 కిలోమీటర్ల వేగంతో వేశాడు. బుమ్రాను తొలిసారి ఎదుర్కొన్న వైభవ్ నిర్భయంగా ఆ షాట్ ఆడాడు. మిడిల్ అండ్ లెగ్ లెన్త్‌లో పడిన ఆ బంతిని అవలీలగా మిడాన్ మీదుగా సిక్సర్ కొట్టాడు. ఈ మ్యాచ్‌లో బుమ్రా బౌలింగ్‌లో సూర్యవంశీ రెండు సిక్సర్లు బాదడం గమనార్హం. ఇక బౌల్ట్, శార్దూల్ బౌలింగ్‌లో కూడా సిక్సర్లు దంచాడు. ఫస్ట్ బాల్‌నే సిక్సర్‌గా కొట్టిన తర్వాత బుమ్రా నవ్వుకుంటూ వెనుదిగిరిపోయాడు. ఇక ఆ ఓవర్‌లో నాలుగో బంతిని అతను బ్యాక్‌వర్డ్ లెగ్ స్క్వేర్ మీదుగా సిక్సర్ బాదాడు. బుమ్రా వేసిన తొలి బంతినే వైభవ్ సిక్సర్ కొట్టడం వల్ల తనపై వత్తిడి తగ్గినట్లు జైస్వాల్ పేర్కొన్నాడు. ఈ మ్యాచ్‌లో జైస్వాల్ 32 బంతుల్లో 77 రన్స్ చేసి నాటౌట్‌గా నిలిచాడు. అతని ఇన్నింగ్స్‌లో 10 ఫోర్లు, నాలుగు సిక్సర్లు ఉన్నాయి. 11 ఓవర్లలో ఆర్‌ఆర్ జట్టు 3 వికెట్ల నష్టానికి 150 రన్స్ చేయగా, ఆ లక్ష్య చేధనలో ముంబై జట్టు 9 వికెట్లు కోల్పోయి కేవలం 123 రన్స్ మాత్రమే చేసింది.

### పాకిస్తాన్ క్రికెటర్లకు సువర్ణావకాశం

నలుగురు పాకిస్తాన్ క్రికెటర్లు లక్కీ ఛాన్స్ కొట్టారు. త్వరలో ప్రారంభం? కానున్న ఇంగ్లండ్ దేశవాలీ సీజన్ కోసం వేర్వేరు జట్లకు ఎంపికయ్యారు. మొహమ్మద్ అబ్బాస్, సుఫియాన్ ముఖీమ్‌ను డెర్బీషైర్.. ఉసామా మిర్‌ను వార్సెస్టర్‌షైర్ జట్లు ఎంపిక చేసుకున్నాయి. మొహమ్మద్ నవాజ్ టీ20 బ్లాస్ట్ (జట్టు ఖరారు కాలేదు) ఆడేందుకు అనుమతి పొందాడు. వీరందరికీ పాకిస్తాన్ క్రికెట్ బోర్డు చీజులు జారీ చేసింది. వీరిలో నవాజ్, ఉసామా మిర్‌కు దీర్ఘకాలిక అనుమతి లభించగా.. సుఫియాన్ ముఖీమ్ జూన్ 7 వరకు మాత్రమే అనుమతి పొందాడు. మరో క్రికెటర్ అబ్బాస్‌కు సీజన్ మొత్తానికి అనుమతి లభించింది. స్పిన్ బౌలింగ్ ఆల్‌రౌండర్ అయిన మొహమ్మద్ నవాజ్, స్పిన్ బౌలర్ సుఫియాన్ ముఖీమ్ ు20 బ్లాస్ట్‌లో మాత్రమే ఆడనుండగా.. ఫాస్ట్ బౌలర్ మొహమ్మద్ అబ్బాస్ కౌంటీ ఛాంపియన్‌షిప్‌తో పాటు అన్ని ఫార్మాట్లలో ఆడతాడు. ఉసామా మిర్ విషయానికొస్తే.. ఈ వైవిధ్యభరితమైన స్పిన్ బౌలర్ అన్ని ఫార్మాట్లలో ఆడేందుకు అనుమతి పొందాడు. నవాజ్, ముఖీమ్, ఉసామా మిర్ ు20 బ్లాస్ట్‌లో ప్రతిభను చూపి, పాకిస్తాన్ టీ20 జట్టులోకి రీఎంట్రీ ఇవ్వాలని ఉవ్విళ్లూరుతున్నారు. జాతీయ జట్టులోకి తిరిగి వచ్చేందుకు వీరికి ఇది సువర్ణావకాశం.

AKSHARA SAAVAL PRINTED PUBLISHED EDITED AND OWNED BY BADAVATH BALAJI PRINTED AT H.NO.-1-9-1296/5/B/A/1, NEW SHAYAMPET, KAZIPET MANDAL, HANUMAKONDA, TELANGANA-506001,EDITOR B.BALAJI CELL:8096677136 H.NO.-45/12/151, INDIRA NAGAR, MANDAL GEESUGONDA, WARANGAL TELANGANA-506013_ **RNI** :TEL TEL / 2023/ 84132